స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 134 | హైదరాబాద్ | గురువారం | 24-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

రాష్ట్రపతితో ప్రజల ఇష్టాగోష్ఠి సమావేశం

న్యూఢిల్లీ, మే 23: ఈవేళ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పూర్వానుమతి లేకుండానే ప్రజల్ని కలిసిన సందర్భంగా ఒక బుర్రాశ్రీ, సమీపగ్రామాల పాలవ్యాపారులు, ఒక అంధుడు ఆయనతో ముచ్చటించారు. కొందరు దరఖాస్తులందించారు, మరికొందరు సిద్ధంగాఉన్న ఫొటోలకు తమ కష్టనష్టాలు తెలుపగా వారు వ్రాసుకున్నారు. చాల మంది రాష్ట్రపతిని అభినందించి పుష్పగుచ్ఛాలందించారు. పోలీసులాటుం, వసతిలోపం గురించి ఫిర్యాదు లివ్వబడ్డాయి. కొందరు తమ స్వప్న హారాలు తెలిపి సలహాఅడిగారు కూడా.

ఆదిలాబాద్ జిల్లా గ్రామంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్, మే 23

ఆదిలాబాద్ జిల్లా కొత్తి గ్రామంలో యీనెల 10వ తేదీన జరిగిన అగ్నిప్రమాదమందు ఒకస్త్రీ మరణించింది, 60 వేలు విలువగల స్థిరాస్తి బూడిదైంది.

నెల్లూరు జిల్లా కొడవలూరు వద్ద జరిగిన లారీ ప్రమాదంలో మృతులసంఖ్య 8కు పెరిగింది.

నిన్నసాయంత్రం ఏలూరులో వెను తుఫానుగాలి వీచి ఒకచెట్టు విరిగిపడినందున 14 సంవత్సరాల విద్యార్థి మరణించాడు.

రాష్ట్రంలో క్షామపరిస్థితుల శాశ్వతనిరోధానికి పథకం తయ్యారీ

సంతకావిడిగ్రామంలో పోలీసు కాల్పులు

పంచాయతి ఎన్నికల సందర్భంగా నిషేధాజ్ఞల ఉల్లంఘన: ఒకరి మృతి

హైదరాబాద్, మే 23

శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకా సంతకావిడి గ్రామంలో పంచాయతి ఎన్నికల సందర్భంగా నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించి సమావేశమైన ప్రజలపై కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు, మరొకరు గాయపడ్డారు.

నిన్న సంతకావిడి గ్రామంలో పంచాయతి ఎన్నికల సందర్భంగా ఉద్రేకాలు పెరిగినందున 144 వ సెక్షన్ విధించబడింది. జాగ్రత్తా చర్యగా గ్రామంలో సాయుధ రిజర్వు పోలీసు దళాలు రెండు ఉంచారు.

ఎన్నికలకై ప్రజలు నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించి సమావేశమయ్యారు. పోలీసులు హెచ్చరికలు చేసినా లాఠీ ఛార్జిజరిపినా ప్రజలునిరక పోలీసులపై రాళ్ళు రువ్వడం జరిపారు. ఇందువల్ల పోలీసు సూపరింటెండెంటు కొందరు పోలీసులు గాయపడ్డారు. చివరికి చేసేది లేక పోలీసులు కాల్పులు జరిపారు.

పంచాయతి ఎన్నికలు వాయిదా వేయబడ్డాయి.

మొత్తం కుటుంబం హత్య

బెంగుళూరు సమీప గ్రామంలో దుర్ఘటన

బెంగుళూరు, మే 23

ఇక్కడికి 15 మైళ్ళదూరాన ఉన్న బసవాపూర్ గ్రామంలో నిన్న ఎవరో ఒక వ్యవసాయ కుటుంబాన్ని మొత్తం హత్య చేసి పరారీ అయిపోయాడు. ఈ ఘోరకృత్యం జరిగిన సమయములో గ్రామస్తులు చాల మంది పొలాలలో ఉన్నారట. ఈహత్యలకు పాల్పడి 40 ఏళ్ళ స్త్రీ, 20 ఏళ్ళకుమార్తె, వాళ్ళు నెలల పసిపాపతో సహా ఇద్దరు మనుమలు వెంటనే చనిపోయారు. 5 సంవత్సరాల పిల్ల ఆసుపత్రిలో చనిపోయింది.

ఎన్నికల్లో వినియోగించిన ప్రచార సాహిత్యం

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వం పరిశీలించనున్నదని శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 23

గత యెన్నికల్లో వినియోగించిన ప్రచారసాహిత్యాన్ని పోస్టర్లు, కరపత్రాలతోపాటు దేశీయాంగ మంత్రిత్వము పరిశీలించనున్నదని నేడు లోకసభలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తెలిపారు.

ప్రజల ఆలోచనా విధానాన్ని, ఓటుహక్కును పరిణామ విధంగా వినియోగించింది లేదో తెలుసుకొనేందుకై పైచర్య ఉద్దేశించబడింది.

ఇంతవరకు 5 రాష్ట్రాలు మాత్రం ప్రచార సాహిత్యాన్ని కేంద్రానికంపినవి. మిగతా రాష్ట్రాలు గూడ త్వరలోనే అందజేయవచ్చు.

ఎన్నికల సందర్భంగా అసభ్యకరమైన సాహిత్యం పంచిపెట్టబడిందని ప్రధాని శ్రీ నెహ్రూ తెలియజేసిన తర్వాత దేశీయాంగ మంత్రిత్వం అట్టి సాహిత్యాన్ని పరిశీలించ నుద్దేశించింది. వచ్చేజాతీయ సమైక్యతాసంఘ సమావేశంలో గూడ ప్రచార సాహిత్యము పరిశీలింపబడుతుందని మంత్రి చెప్పారు.



రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వరంగల్లులో 20వతేదీన సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపి ప్రసంగిస్తున్న దృశ్యం.

విమాన ప్రమాదం

కన్సాస్‌సిటి, మే 23

మిషాగోనుండి కన్సాస్ పట్టణానికి 45 గురు ప్రయాణికులతో వస్తున్న బోయింగ్ జెట్ విమానం కాన్పించడంలేదు. ఇక్కడికి నైరుతిలో 145 మైళ్ళ దూరమందుగల సెంటర్‌విల్లికి దక్షిణాన ఈ విమానం శిథిలాలు కాన్పించినవి. ఇంతవరకు ఈప్రమాదం నుండి ఎవరు బ్రతికి బయటపడినటులు వార్త అందలేదు.

4 దినాల పసిగుడ్డుకు మార్ఫియా ఇంజక్షన్!

హనుమకొండ ప్రసూతి ఆసుపత్రిలో డాక్టర్ల అశ్రద్ధవల్ల వార్డుబాయి కావించిన వైద్యం

(మా ప్రత్యేక విలేఖరి) వరంగల్, మే 23

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో నాలుగు దినాల శిశువుకు మార్ఫియా ఇంజక్షన్ ఇవ్వబడినందున ఆ శిశువు ప్రమాద పరిస్థితిలో పడిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

ఈ సంఘటన 21వ తేదీన జరిగింది. ఈ ఆసుపత్రిలో డాక్టర్ల అశ్రద్ధ వలన మందులు క్రమపద్ధతిలో వాడనందున ఈప్రమాదస్థితి ఆ శిశువుకు సంభవించినట్లు తెలుస్తున్నది.

ఆరోజున ఒకనర్సు ఆదేశంపై ఒక వార్డుబాయి నాలుగు దినాల శిశువుకు మార్ఫియా ఇవ్వడంతో ఆశిశువు స్పృహకంలేక పడిపోవడం ఒళ్ళంతా వచ్చబడడం జరిగింది. మామూలుగా చూడడానికివచ్చిన శిశువు తండ్రికి ఈ సంగతి తెలిసి డాక్టర్లతో చెప్పినప్పటికి శ్రద్ధతీసుకోబడలేదట. తరువాత మరికొన్ని మందులు వాడారని ప్రస్తుతం శిశువు క్షేమంగానే ఉన్నాడని తెలుస్తున్నది.

ఈసంఘటనపై విచారణజరుపుతున్నామని సూపరింటెండెంటు డా॥ శ్రీమతి మజన్తయిన్‌చాతో పత్రికలవారికి నేడు తెలిపారు. ఇతరవివరాలామె తెలుపనిరాకరించారు. ఈ సంఘటన పోలీసువారికి కూడా తెలుపబడింది.

సమితి పరిశీలకుల్ని పంపడానికి ఉథాంట్ నిరాకరణ

పశ్చిమ ఇరియన్ వివాదం

పరిష్కారానికి ఉభయదేశాలకు విజ్ఞప్తి

న్యూయార్క్, మే 23

పశ్చిమ ఇరియన్ సమస్యపై శాంతియుత పరిష్కారానికి ప్రయత్నించడం పోయి దురాక్రమణ చర్యలకు పూనుకోవడం ఇకనైనా ఆపవలసిందని నెదర్లాండ్స్‌కు, ఇండొనీషియాకు నేడు ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తిచేశారు.

ఇండొనీషియా దురాక్రమణకు పూనుకోకుండా సమితి ఆదేశించాలని నెదర్లాండ్స్ ప్రధాని ప్రొ॥ జూన్ డిక్వేతనకు పంపిన లేఖకు జవాబుగా ఉథాంట్ ఈ విజ్ఞప్తిప్రకటన చేశారు.

పశ్చిమ ఇరియన్‌కు సమితి పరిశీలకుల్ని పంపాలన్న జూన్ డిక్వే కోర్కెను ఉథాంట్ తిరస్కరించారు. ఇండొనీషియా కూడా కోరితేనే సమితి పరిశీలకుల్ని పంపవీలుంటుందని ఆతడు తెలిపారు.

1962-63 ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్

రాష్ట్ర మంత్రివర్గంచే పరిశీలన

హైదరాబాద్, మే 23

ఆంధ్రప్రదేశ్ 1962-63 బడ్జెట్‌పై మంత్రివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశమై పరిశీలన జరిపింది.

స్టేట్ మంత్రులు శ్రీయుతులు పి.వి.నరసింహారావు, బి.వి గురుమూర్తి, ఆలపాటి వెంకట రామయ్య నేటి మంత్రివర్గ సమావేశములో పాల్గొన్నారు.

8 వ ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వం 105 కోట్ల ఆదాయాన్ని పెంచాల్సియుంది. ఈ సంవత్సరము, తర్వాతి మూడు సంవత్సరాలలో నూతన పన్నుల ద్వారా 53 కోట్లు రాబట్టబడును. మిగతా 52 కోట్లు పొదుపు ఉద్యమం, ప్రజాబుణాలద్వారా సమకూర్చాల్సియుంటుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

తెలుగు టైపురైటర్

తెలుగు టైపురైటర్ వివిధ రకాల కీబోర్డును 6 మాసాలపాటు పరిశీలించి యేదో ఒక రకమైన కీబోర్డును ఎంపిక చేసేందుకై ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు యిచట నిర్ణయించింది.

కీబోర్డులను పరిశీలన రాష్ట్రశాసన సభ సెక్రటేరియట్ జరుపుతారని 6 మాసాల తర్వాత అంతిమ నిర్ణయం ప్రభుత్వం చేస్తుందని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము తిరిగి జూన్ 1 వ తేదీన ఉదయం 8-30 గంటలకు సమావేశ మౌతుంది.

బ్రిటన్ నుండి మరో రెండు అప్పులు

ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 23

బ్రిటిష్ ప్రభుత్వం భారత పంచవర్ష ప్రణాళికకై ఇచ్చే మరి రెండు అప్పుల ఒప్పందాలపై ఢిల్లీలోని బ్రిటిష్ రాయబారి సర్ పాల్ గోరె బూత్ భారత ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి ఎల్. కె. ఝా సంతకాలు చేశారు.

ఇందులో ఒక అప్పు దుర్గాపూర్ ఉక్కు కర్మాగార విస్తరణకై ఇవ్వబడేది; ఇది 22 మిలియన్ స్టెర్లింగ్ కలది. రెండవది భారతదేశానికి బ్రిటిష్ ఎగుమతులకై 10 మిలియన్ స్టెర్లింగ్‌ల అప్పు. ఈ రెండు అప్పుల ఇరువదిఐదు సంవత్సరాలతో తీర్చాలి.

8 కోట్ల ఖర్చుతో కోటిన్నర ప్రజకు ప్రయోజనం

మంత్రివర్గ సమావేశంలో ఆమోదం

హైదరాబాద్, మే 23

ఆంధ్రప్రదేశ్‌లోని 16.9 మిలియన్ జనాభా నివసించే 69 వేల చదరపు మైళ్ళభాగంలో ప్రతియేడూ క్షామ పరిస్థితులు ఎదురవుతున్నాయి కావున ఆ శాటక ప్రమాదాన్ని శాశ్వతముగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధపరిచింది. ఈ క్షామ నిరోధకపథకం నల్గొండ, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, హయిద్రాబాద్, కర్నూలు, కడప, చిత్తూరు నెల్లూరు జిల్లాలలోని 10 తాలూకాలకు వర్తిస్తుంది.

రాష్ట్రంలో తరుచుగా కాటకాలకు గురగుచున్న ప్రాంతాలలో శాశ్వత నిరోధ చర్యలకై రు. 8.07 కోట్ల వ్యయంతో కూడిన మూడేండ్ల ముసాయిదా ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నేడు ఆమోదించింది.

ప్రణాళిక కయ్యే ఖర్చు నంతా కేంద్రమే భరిస్తున్నది. కనుక ముసాయిదా ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ కేంద్రానికి సమర్పిస్తారు.

శ్రీ ఎం. వి కృష్ణప్ప కేంద్ర వ్యవసాయ మంత్రిగా నున్నప్పుడు లోకసభలో ఒకప్రకటనచేస్తూ ఆంధ్రప్రదేశ్ మైసూర్, మహారాష్ట్రాలందు శాటకాలను నిరోధించుటకు ప్రత్యేక ఉద్యమం మూడవ ప్రణాళికలో ప్రారంభింపబడుతుందని చెప్పారు. అట్టిప్రకటనను పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం ముసాయిదా ప్రణాళికలను సిద్ధము చేయాల్సిందిగా రాష్ట్రాలను కోరింది, మూడు రాష్ట్రాలలో తరుచు శాటక పరిస్థితులేర్పడు ప్రాంతాల వైశాల్యం 99,000 మైళ్ళుండి జనాభా 28 మిలియన్లు

రాష్ట్ర ప్రభుత్వము ఆమోదించిన ముసాయిదా ప్రణాళిక పైలెట్ ప్రాజెక్టు పథకంక్రింద మన్నది. నల్గొండ, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, కర్నూలు కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో 10 తాలూకాలందు 69,000 చదరపు మైళ్ళ భూభాగంలో తరుచు శాటకాలు సంభవిస్తున్నవి. ఈ ప్రాంతాల జనాభా 14.9 మిలియన్లు

ముసాయిదా ప్రణాళికలో నీటిపారుదల పథకాలకు 80 లక్షలు, కమ్యూనిటి బావులకు రు. 1 కోటి, పశుపోషణకు 22 లక్షలు, లఘుపరిశ్రమలకు 1.07 కోట్లు, భూసార పరిరక్షణకు 1.06 కోట్లు, అడవులకు 84 లక్షలు, సహకారానికి 21 లక్షలు, వ్యవసాయ పథకాలకు 22 కోట్లు కేటాయించబడినవి.

30 అంగుళాల కన్న తక్కువ వర్షపాతమున్న ప్రాంతాలు శాటక ప్రాంతాలక్రిందే లెక్కఅని, వివిధపథకాలపై ఖర్చుపెట్టుడబ్బు ప్రతిఫలము నిస్తుందని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు. పైలెట్ పథకం సత్ఫలితాలనిచ్చినచో ఇతర శాటక ప్రాంతాలకు కూడా విస్తరింపబడుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్

హైదరాబాద్, మే 23

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి లోగడ నామినేటు చేయబడిన శ్రీకాకుళంజిల్లా, లోకసభ సభ్యులు శ్రీ వి. రాజగోపాలరావు పేరును ప్రభుత్వం ఉపసంహరించి, వారిస్థానంలో శ్రీ కె. విజయభాస్కర రెడ్డి అడ్వొకేటు కర్నూలును డైరెక్టరుగా నామినేటు చేసింది.

నూరు రూపాయల దొంగనోట్లు

న్యూఢిల్లీ, మే 23

నూరు రూపాయల దొంగనోట్ల అభ్యోత్తి అమ్మేవారిని పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వివిధ నగరాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మండి నూరుకుపైగా ఇట్టినోట్లు పట్టుబడినవి.

ఈనోట్ల రెండు భాగాలను వేరుకాగితాలపై ముద్రించి చాలా జాగ్రత్తగా అతుకుపెట్టబడిఉన్నవట. వీటిపైహాఫ్ మార్కులు లేవు. వీటిపైజలగూడా అసలు నూరు రూపాయల నోట్లకన్నా చిన్నగా ఉన్నది. కాగితంకూడా ముతక రకమే.

పాఠశాలల బాలురకు మధ్యాహ్న భోజనం

ప్రతిపాదన కేంద్రప్రభుత్వ పరిశీలనలో

న్యూఢిల్లీ, మే 23

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో పాఠశాలలకు వెళ్ళు బాలబాలికలకు మధ్యాహ్న భోజన శాశ్వతక్రమాన్ని విస్తరించే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడు లోకసభలో తెలిపారు

ఈకార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు పరచాలని స్కూల్ పాఠ్యక్రమ కమిటీ సిఫారసు చేసింది. 1960-61లో అన్ని రాష్ట్రాలు కేంద్రపరిపాలితప్రాంతాల్లో 540294 పాఠశాలల్లో 2461718 మంది పిల్లలకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించబడింది.

రెండు రకాల ట్రంక్ టెలిఫోన్ రేట్లు

జూన్ మొదటి తేదీ నుండి అమలు

న్యూఢిల్లీ, మే 23

జూన్ మొదటి తేదీనుండి ట్రంక్ టెలిఫోన్ కాల్ లకు రెండు రేట్లు ఉంటాయని ఉదయము 8 గంటలనుండి సాయంత్రము 7 గంటల వరకు పూర్తి రేట్లు సాయంత్రము 7 గంటల నుండి ఉదయము 8 గంటల వరకు సగము రేట్లు తీసుకోబడుతాయని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీజగజీవన్ రామ్ నేడు లోకసభలో తెలిపారు.

ఇట్టి మార్పును ప్రవేశ పెట్టడము వల్ల టెలిఫోన్ డిపార్టుమెంట్ కునష్టం కలుగ వచ్చునే కాని ఈవిధానమువల్ల డిపార్టుమెంటువారు చందా డబ్బులు ఎదుర్కొనే పెక్కు చిక్కులు దూరం అవుతాయని ఈ క్రొత్త రేట్ల ప్రభావ సామాన్యం అవ్వోవించగలదని తాము భావిస్తున్నామన్నారు శ్రీరామ్.

తమ మంత్రిత్వశాఖ బడ్జెటు పద్దులపై చర్చను ముగిస్తూ టెలిఫోన్ డిపార్టుమెంట్‌లో సామర్థ్యాన్ని పెంపొందించడానికై తీసుకొనబడుతున్న విధ చర్యల వేర్కొన్నారు ఎక్స్‌ట్రా డిపార్టుమెంటల్ స్టాఫ్ జీతభత్యాలను పెంచదలుస్తున్నటుల చెప్పారు వీరు. ఇప్పుడు కొన్ని వర్క్‌షాపులలోగల పోతిన్నాహక బోనసు ఇంకా ఎక్కువ వర్క్‌షాపులకు ఇతరవర్గాల ఉద్యోగులకు విస్తరించబడగలదన్నారు.

కాజీపేట-బెల్లంపల్లి మధ్య జంట రైలు మార్గం

ఈఏడాది బడ్జెటులో చేర్చినట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 23

కాజీపేట- బెల్లంపల్లి సెక్షన్‌లో వార్ధాంపేట, రాఘవాపురముల మధ్య 9 మైళ్లు, హాసన్ పర్తి రోడ్డు కాజీపేటల మధ్య 7.75 మైళ్ళు జంటరైలుమార్గం నిర్మాణం 1962-63 బడ్జెటులో చేర్చారు.

సర్వేపని జరుగుతున్నదనీ ఈ సంవత్సరంలో 85 శాతం మట్టిపని, వంతెనల పని పూర్తి కాగలదనీ కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ లోకసభలో శ్రీ ఇ. మధుసూదనరావు ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు.

ఆడవాళ్ళ పెట్టెలలో రక్షణ సౌకర్యాలు

ఆరు రైల్వేలలో ఎంచుకున్న పన్నెండు ఎక్స్‌ప్రెస్, మెయిల్ బళ్ళలోని స్త్రీల పెట్టెలలో ఆపదలలో ఉన్నప్పుడు సహాయం కోరడానికి మీట ఏర్పాటుచేశారనికూడా ఆయన మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ప్రపదిచ శిశుసంక్షేమ సంస్థమంచి సహాయం

భారతప్రభుత్వప్రతిపాదనలమేరకు 1963లో భారతదేశానికి పరికరాలు, గ్రాంటులు, యితర సహాయాల నిమిత్తం 5 మిలియన్‌ల డాలర్లు కేటాయించే విషయం పై సంస్థఎగ్జిక్యూటివ్ బోర్డు త్వరలో పరిశీలించ గలదని కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డా॥ డి. యస్. రాజు వివరించారు.

అణువిద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఖర్చు తగ్గించే పద్ధతులు

లండన్, మే 23

మామూలు ఇంధనాలను వినియోగించే కేంద్రాలలో తయారయ్యే విద్యుచ్ఛక్తి అంతతక్కువఖర్చుకు అణువిద్యుచ్ఛక్తికూడా లభించడానికి సహాయపడే పద్ధతిని జాల్డర్ హాల్ లో రూపొందించారు. 450 డిగ్రీల సి వరకూ ఇంధనాలను తక్కువఖర్చుతో వేడెక్కించి రియాక్టర్లవని జరిగించేపద్ధతి రూపొందించారు.

ఉద్యోగ విరమణ చేయాలని నిర్బంధమేమీ లేదట

ఇంగ్లీషు రానిగుమస్తాల విషయమై ప్రభుత్వ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, మే 23

ఇంగ్లీషు రాని క్లర్కులకు, ఇతర ప్రభుత్వోద్యోగులకు 5 యేండ్ల వెయిటేజునిచ్చి ఉద్యోగ విరమణ చేయించాలని ప్రభుత్వం జారీచేసిన ప్రకటన యిష్టమున్న వారికే వర్తిస్తుందిగాని నిర్బంధమేమీలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఇంగ్లీషు తెలియని ప్రభుత్వోద్యోగులు కొందరు ఉద్యోగవిరమణచేయాలని రెవిన్యూబోర్డు నోటీసులు జారీ చేసిందని ఈమధ్య విమర్శలు వచ్చినవి.

ఒకవేళ బోర్డు అలా జారీచేసినచో హద్దుమీరి వర్తించినట్లే. బోర్డునుంచి ఈ విషయమైప్రభుత్వంనివేదికనుకోరింది.

కమ్యూనల్ జి.ఓ.

కమ్యూనల్ జి.ఓ. సాధారణంగా అమలుజరుపబడుతున్నదనీ, జి.ఓ నను సరించి నిబంధనలు సవరింపబడుచున్నవని ఆయన చెప్పారు. కొన్ని సందర్భాలలో జి.ఓ.ను అమలుజరుపకుండా మినహాయింపవచ్చని ఆయనఅన్నారు.

భారీ విద్యుత్పరికరాల ఉత్పత్తి

ప్రయివేటు పెట్టుబడిదారులకు లైసెన్సు లివ్వాలని కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, మే 23

భారీ విద్యుత్పరికరాల ఉత్పత్తికై ప్రయివేటు పెట్టుబడిదారులు పరిశ్రమల్ని స్థాపించడానికి లైసెన్సులిచ్చే విషయం కేంద్రంఆలోచిస్తున్నట్లునేడు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

దేశంలో భారీ విద్యుత్పరికరాల అవసరత ఎంతఉన్నదీ సర్వేజరిపింపబడుతున్నదనీ ఆనివేదిక అందింపిమ్మట నిర్ణయం తీసుకోబడుతుందని ఆయన చెప్పారు.

టెలిఫోన్‌ల డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం హిమాయత్ నగర్‌కు మార్పు

హైదరాబాద్, మే 23

ప్రస్తుతం సైఫాబాద్‌లో టెలిఫోను ఎక్స్ఛేంజి కార్యాలయభవనంలోఉన్న టెలిఫోన్‌ల డివిజనల్ ఇంజనీరుకార్యాలయాన్ని 1962 మే 25 28 తేదీలలో హిమాయత్‌నగర్‌లోని "అరుణోదయం" అనే పేరుగల భవనములోకి (ఇంటి నెంబరు 8-6-300 అరవిందు లైబ్రరీకి ఎదురుగాఉన్న సందులో) మారుస్తున్నారు. ఈ కార్యాలయము కొత్త భవనంలో 1962 మే 26వ తేదీ నుంచి పని ప్రారంభిస్తుంది.

కావలెను

భువనగిరి తాలూకా, యాదగిరి గుట్టపైనగల శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి సంస్కృత విద్యాపీఠమునకు ఒక ఉపాధ్యాయుడు కావలెను.

అర్హతలు :-

A. విద్యాయోగ్యతలు :- శిరోమణి, లేక విద్యాప్రవీణ లేక B OL. పరీక్షలలో యేదైన ఒక పరీక్షయందుత్తీర్ణులై యుండవలయును.

B. ఓరియంటల్ పాఠశాలలో 5 సం॥ లు పని చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎంట్రెన్సు (సంస్కృతము) పాఠ్యభాగమును తుణ్ణముగా పాఠములు చెప్పగల్గియుండవలయును.

C వయస్సు :- 25 సం॥ పైన 30 సం॥ మించకుండా ఉండిన అభ్యర్థుల నుండి తేది 18-6-1962 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

వేతనము :- నెల 1 కి Rs 81-3-130/81 & 30/- D. A. మరియు సామాన్య ఉచిత గృహ వసతి కల్పించబడును.

అభ్యర్థి నియామకం ఒక సం॥ కొరకు తాత్కాలికముగా జరుగును, తరువాత సామర్థ్యమును బట్టి భాయంచేయబడును.

అభ్యర్థులు తమ దరఖాస్తులవెంట యోగ్యతాపత్రములు జతపరచి పై తేదీ లోగా ఈ క్రింది అడ్రసు వారికి అందజేయవలయును.

యింటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై రావలసియుండును.

తెలంగాణా అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును.

(Y. బ స్వ య్య)
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం
యాదగిరిగుట్ట- తా॥ భువనగిరి- అం. ప్ర.

ఎగుమతిదార్లకు పరపతి సౌకర్యాలు

ప్రభుత్వ పరిశీలనలో వివిధ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మే 23

ఎగుమతిదార్లకు పరపతి సౌకర్యాల పెంపొందించేందుకు ప్రభుత్వ పరిశీలనలో వివిధ ప్రతిపాదనలు ఉన్నాయి.

ప్రయివేటు విభాగములో పరిశ్రమల అభివృద్ధికయి ఋణాల ఇచ్చే యిండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా ఎగుమతిదారులకు దీర్ఘకాలికఋణాలఇప్పించాలనే ప్రతిపాదన ఒకటి ఉన్నది. ఇదే విధముగా ఎగుమతి వ్యాపారములనేసే సంస్థలకు ఉదారముగా దీర్ఘకాలిక ఋణాల ఇచ్చేందుకు షెడ్యూల్డు బ్యాంకులకు సలహా ఇవ్వాలని రిజర్వు బ్యాంకు కోరబడినది.

5గురు పత్రికాప్రచురణ కర్తలకు జుర్మానా

న్యూఢిల్లీ, మే 23

అయిదుగురు వార్తాపత్రికా ప్రచురణ కర్తలకు 1867 లోని పత్రికల, పుస్తకాల రిజిస్ట్రేషన్ చట్టంలోని 19 డి (5) సెక్షనును అనుసరించి భారత వార్తా పత్రికల రిజిస్ట్రారుకు వార్షిక నివేదిక పంపనందుకుగాను ఢిల్లీ మేజిస్ట్రేటు జుర్మానా విధించారు. ఈ వార్తా పత్రికల్లో మూడు మధ్యప్రదేశ్‌లోనూ, ఒకటి పంజాబు, మరొకటి ఉత్తరప్రదేశ్‌లోనూ ప్రచురించబడుతున్నాయి. ఆ పత్రికల పేర్లు "సిఖ్" (పంజాబ్ దినపత్రిక, అమృతసర్) "దైనిక్ భాస్కర్" (హిందీ దినపత్రిక, ఝాన్సీ) "దైనిక్ భాస్కర్" (హిందీ దినపత్రిక, ఉజ్జయిని) "దైనిక్ భాస్కర్" (హిందీ దినపత్రిక, భోపాల్) "మధ్యప్రదేశ్ హెరాల్డు" (ఆంగ్లదినపత్రిక, భోపాల్.)

ఈ ప్రచురణ కర్తలపై పత్రికల, పుస్తకాల రిజిస్ట్రేషన్ చట్టంలోని 19 వ, సెక్షన్ క్రింద పత్రికల రిజిస్ట్రారు ఫిర్యాదు చేశారు. ఆయా ప్రచురణ కర్తలకు ఈ విషయమై ముందు నోటీసులు ఇవ్వడం జరిగింది. వారు సరియైన సమాధానము ఇవ్వలేకపోయినందువల్ల వారిపై కేసులు పెట్టారు.

అఫ్గనిస్తాన్‌కు సోవియట్ అప్పు

కాబూల్, మే 23

సోవియట్ దేశము ఆఫ్గనిస్తానుల మధ్య విజయవంతంగా కొనసాగిన సంప్రదింపుల ఫలితంగా అఫ్గనిస్తాన్‌కు సోవియట్ దేశము అప్పులివ్వటానికి సంబంధించిన ఒక ఒడంబడికపైన కాబూల్‌లో సంతకాలు జరిగాయి. సలాంగ్‌లోయ, జలాలాబాద్‌ల గుండా మోటారు రోడ్డు నిర్మాణానికి ఒక వంతెనాలవ నిర్మాణానికి సోవియట్ దేశం సహాయం చేస్తుంది.

ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

గోపాలపురంలో

కొత్తపేట, మే 23

గోపాలపురంలోని శ్రీనీలంసంజీవ రెడ్డి ఉన్నత పాఠశాలలో యీ నెల 19వ తేదీన శ్రీ నీలం సంజీవరెడ్డి 50వ జన్మదినోత్సవము గొప్పవైభవముగా జరిగినది.

ఉదయము పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందముచే బ్రహ్మాండమయిన ఊరేగింపు జరుపబడిన తరువాత పాఠశాల ఆవరణలో శ్రీ తమ సంపూడిసూర్యారెడ్డి (బి.ఎ.బి.యస్.సి.బి.యిడి)చే జండా పతాకోత్సవం జరుపబడినది.

పాయంకాలము ఉన్నత పాఠశాల ఆవరణలో, ఉన్నత పాఠశాల కమిటి అధ్యక్షులు శ్రీ ఆకులఆదినారాయణ మూర్తిగారిఅధ్యక్షతనుగొప్పబహిరంగసభ జరుపబడినది. సభలో గ్రామములోని స్త్రీలు, పిన్నలు, పెద్దలుపాల్గొనిరి ప్రార్థనానంతరము ఉన్నతపాఠశాల హెడ్మాష్టరు శ్రీ తమ వంపూడి సూర్యారెడ్డి సభలో ఉపన్యసించారు.

గోపాలపురంగ్రామంలో వేంచేసిఉన్న శ్రీ వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వరస్వామి దేవాలయములనలో, ముఖ్యమంత్రిసంజీవరెడ్డిపేర ఉపాలు పూజాదికాలు శ్రీ ఆకుల ఆదినారాయణమూర్తి ఆధ్వర్యాన నిర్వహించబడినవి.

కేతనకొండలో

స్థానిక పరపతి సంఘ అధ్యక్షుని ఆధ్వర్యాన యీ నెల 19వ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 50వ జన్మదినోత్సవం ఘనముగాజరుపబడినది- ఈ సందర్భంలో యేర్పాటు చేసిన సభకు శ్రీ కె. వి జి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.సభలో పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలందచేస్తూ ప్రసంగించారు. సభకు ముందు గ్రామంలో ఊరేగింపు నిర్వహించబడింది.

శుభకృత్ సం॥ వైశాఖ బ॥ పంచమి
సా 4 56 ఉపా నా 6-51
రా వ 9-49 మొ: 11-18 వరకు
(శాలివాహన శకము: 8-8-1884)
24-5-1962 గురువారము

"జననీవధంబు సేసిన
ననుమానమె నరక
మగుట యని యుడి
గితిఁ బో జనకావ
మాన మొరరించిన
వానికి నరకమున
వసింపఁగ వలదే."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

24 మే 1962

గురువారము

రాజకీయ బాధితుల పునరావాసం

రాజకీయ బాధితులంటే, ఒక కాలంలో దేశస్వాతంత్ర్యం కొరకు, ప్రజల కొరకు తమ సర్వస్వాన్ని త్యాగంచేసి, జైళ్ళకు వెళ్ళి నానా ఇడుములు పడ్డవారని అర్థం వుంటే ఉండవచ్చు, కాని ఈనాడు రాజకీయ బాధితులు అనే పదమునకు నిర్వచనం వేరు. ఇప్పుడు జైళ్ళకు వెళ్ళవలసిన అవసరంకాని, లాఠీదెబ్బల తినవలసిన అగత్యంకానిలేదు. రాజకీయాలు వ్యాపారంగా,అధికార సాధనకు మార్గంగా మారిపోయినందున, ఈరోజుల్లో రాజకీయ బాధితులంటే ఎన్నికల్లో గెలువడానికై వేలు లక్షలు ఖర్చుచేసి ఓడిపోయినవారు, ప్రజాభిమానాన్ని చూరగొనజాలని వారనే చెప్పాలి.

ఈ తడవ ఎన్నికల్లో ఓడిపోయిన నాయకులను, పెద్దలను తిరిగి పదవుల్లో కూర్చోబెట్టడానికో లేక ఏశాసనసభకో, పార్లమెంటుకో ఎన్నిక చేయించడానికో జరుగుచున్న తతంగం, అనుసరింప బడుతున్న పద్ధతులు ప్రజాస్వామ్యాన్ని ఫార్సుగా కేవలం బూటకంగా మార్చివేస్తున్నాయని కొందరు వ్యక్తం చేస్తున్న ఆందోళన గమనింపదగినది. ఎన్నికల్లో పోటీచేసిన రాజకీయపార్టీలు,వానిఅభ్యర్థులపైన ప్రజలుతమకుఏమాత్రంవిశ్వాసం ఉన్నది లేనిది తేల్చివేశారు. పలువురు గత ఎన్నికల్లో ఓడిపోయినమాట నిజం. వారిఓటమి ప్రజలు ఇచ్చినతీర్పుగా శిరోధార్యంగా స్వీకరించక వారిపునరావాసానికై సురక్షిత నియోజకవర్గాల చూపడం, దొడ్డిదోవల వెతకడం హర్షించదగిన చర్య కాదు.

మధ్యప్రదేశ్‌లో డాక్టర్ కట్జూ, మైసూరులో శ్రీ నిజలింగప్ప రాష్ట్ర శాసనసభలకు తిరిగి ఎన్నికయినారు. వీరిద్దరే కాదు, గతఎన్నికల్లోఓడిపోయిన పలువురు మహామహుల పునరావాసానికి వివిధపద్ధతులు అనుసరింపబడినవి. కొందరికి పదవులు కట్టిపెట్టబడితే మరికొందరికి ఇతర ప్రత్యామ్నాయాలు చూపబడినవి. ఇటీవలనే పత్రికలలో ప్రచురితమైన మరో వార్త అజిత్ ప్రసాద్ జైన్ మైసూర్ రాష్ట్రం నుండి లోకసభకు పోటీ చేస్తున్నారని. ఉత్తర ప్రదేశ్‌నుండి పార్లమెంటుకు ఎన్నిక అవడానికి ప్రయత్నించక మైసూరుకు యాత్ర చేయవలసిన అవశ్యకత ఏం కల్గింది?

దేశపు ఒక ప్రాంతంవారు మరోప్రాంతంనుండి లోకసభకు పోటీ చేయడం ఉత్తమ సాంప్రదాయమని ఈ విధంగా భావైక్యతకు, జాతీయ సమైక్యతకు దోహదం లభించగలదని ఎవరైనా వర్ణిస్తే అందులో అతిశయోక్తి ఏమీ లేకపోవచ్చు కాని ఇది ఒక పక్షపు అభిప్రాయమే. ఇందుకు భిన్నంగా వాదించేవారు యిట్టి పోటీలో స్వాగ్రపు వాసనల చూచేవారు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికి ఉత్తమ ప్రజాస్వామిక సాంప్రదాయాల సృష్టించడం, ప్రజాస్వామ్యంలో ప్రజాసామాన్యానికి విశ్వాసం సన్నగిలకుండా చేయడం రాజకీయ పార్టీల కర్తవ్యం.

నేడు ప్రజాసేవకన్నా మంత్రి పదవులు శాసన సభ్యత్వాలపై మోజు హెచ్చింది. ఏపార్టీలో ఉన్నా రాజకీయవాదుల అంతిమలక్ష్యం ఇదేనని తలచవలసి వస్తున్నది. ప్రజలు ఈ విధంగా భావిస్తున్నారంటే ఇందులో అసహజమేమీ లేదు. పార్టీపదవులకన్నా ప్రభుత్వ పదవులకు, అధికారానికి విలువ హెచ్చిపోతున్నది. సేవకు, త్యాగానికి పూర్వంఉన్న విలువ నశిస్తున్నది.

రాజకీయ బాధితుల పునరావాసంకన్నా ఆలోచించవలసినవి, సత్వరమే పరిష్కరించవలసినవిఎన్నోసమస్యలు ఉన్నాయి. ప్రజల కనీస అవసరాల పరిపూర్తికి, పెరుగుచున్న ధరలు మరియు పన్నులనుండి వారికి విముక్తిని కల్గించడానికి ఇతోధిక శ్రద్ధ కృషి అవసరం. రాజకీయ ముఠాలు గ్రూపుల తగాదాలు మంత్రిత్వాలవిస్తరణకన్నా ఇట్టి ప్రజాసమస్యలపట్ల ఆసక్తిని పెంచుకొని సేవచేస్తేనే తప్ప దేశ భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉండబోదు.

ప్రచార కార్యక్రమాలు

హైదరాబాద్, మే 23

గత మార్చి నెలలో రాష్ట్రములో జిల్లా ప్రజా సంబంధాల అధికారులు నిర్వహించిన 125 వాటక, పాటల పోటీలను 90,050 మంది ప్రజలు 15 ప్రదర్శనలను 22,750 మంది ప్రజలు 117 ఫిల్ము ప్రదర్శనలను 1 02,630 మంది ప్రజలు తిలకించారు. 54 బహిరంగ సమావేశాలను నిర్వహించగా వాటికి 22,600 మంది వచ్చారు. ఆవిధముగా సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రచార కార్యక్రమాలను గత మార్చి నెలలో 2.33,080 మంది తిలకించారు.

బుద్ధ జయంత్యుత్సవం

హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 23

జాతీయసమైక్యతనైతిక పునరుద్ధరణ కాంగ్రెస్ అధ్యక్షులు నిన్న పాయంత్రముఆంధ్రసారస్వతపరిషత్తుభవనములో జరిగిన బుద్ధజయంత్యుత్సవ సభను రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్యయం.ఎల్.సి.ప్రారంభించారు. బౌద్ధవాఙ్మయ బ్రహ్మశ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య సభలో ప్రసంగిస్తూ హిందూ, బౌద్ధమతాలు కవలలుగా వర్ణించారు.

జాతీయ సమైక్యత నైతిక పునరుద్ధరణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. డి ఇటాలియా అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె వెంకటచలం సంస్థకార్యదర్శి నివేదికనుసభలో చదివారు. శ్రీ ఆర్ ఎం. జోషి,డా॥ బి.ఎన్. బిందు, శ్రీమతి భారతిసభలో ఉపన్యసించారు.

రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులుగా

డా॥ రాధాకృష్ణన్ అంగీకారం

న్యూఢిల్లీ, మే 23

భారతీయ రెడ్‌క్రాస్ సొసయిటీ. సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ (ఇండియా)మరియు హిందూ కుష్ఠు నివారణ సంఘ అధ్యక్షులుగా నుండుటకు రాష్ట్రపతిడా॥ఎస్-రాధాకృష్ణన్ అంగీకరించారని నేడొక పత్రికా ప్రకటన వెలువడింది.

మే 28 న కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి చర్చ

పాక్ ప్రతినిధి జుల్ఫుల్లాఖాన్ ఆశాభావం

న్యూయార్క్, మే 23

వచ్చే సోమవారం (మే 28) యేర్పాటు చేయబడిన కాశ్మీర్ చర్చను కొనసాగించుటకే భద్రతా మండలి సభ్యులు చాలా వరకు ఏకాభిప్రాయం కలిగి యున్నారని గత రాత్రి యిచట దౌత్య వర్గాల ద్వారా తెలిసింది.

కనీసం జూన్ మాసాంతవరకు చర్చను వాయిదా వేయాలని భారత దేశం అభ్యర్థించగా అట్టి అభ్యర్థనను పాక్ వ్యతిరేకించింది.

పాకిస్తాన్ ప్రతినిధి మొహమ్మద్ జుల్ఫుల్లాఖాన్ నిన్న అమెరికా ఉప ప్రతినిధితో కలిసి ముచ్చటించిన తర్వాత విలేకరులతో మాట్లాడుచు సోమవారం చర్చను నుండలిచేపట్టగలదను ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మే28న చర్చను ప్రారంభించకుండా యుండుటకు బలమైన కారణమేదీ లేదని ఆయన అన్నాడు.

కామన్‌వెల్తు ప్రయోజనం

యుద్ధం నుంచి రెండు సార్లు ప్రపంచాన్ని కాపాడింది

లండన్, మే 23

మే 24 వ తేదీన బ్రిటన్‌లో కామన్‌వెల్తు దినోత్సవాలు జరుగుతవి. పాఠశాలల్లోనూ, క్రైస్తవాలయాలలోనూ సభలు, ఉపన్యాసాలూ, సన్మానాలవంటివి జరుగుతవి

ఈ సందర్భంలో కామన్‌వెల్తు సంఘాల ఉమ్మడిసభ అధ్యక్షుడు డిలావార్ ప్రభు ఈ క్రింది సందేశం ఇచ్చారు:

"పదవ ఎడ్వర్డు పట్టాభిషేకోత్సవం సందర్భంలో కామన్వెల్తు అంతటి నుంచి ప్రతినిధులు సమావేశమై 60 సంవత్సరాలయినది జాతి,రంగు వంటి వివక్షతలతో నిమిత్తంలేకుండా మే24వ తేదీన కామన్వెల్తు దినోత్సవం జరపాలనేఅభిప్రాయం [redacted] మంతటా స్థిరపడినది

"అతి చాలా చాలా సార్లు వచ్చినవి రెండు యుద్ధాలను చూచినది ప్రవంచములో ఆరెండు సందర్భాలలోనూ సమైక్యంగా నిలచిన కామన్వెల్తు ఆశాకిరణమైనది.

"కానీ అసలు పెద్దమార్పులన్నీ గత 15 సంవత్సరాలలోనూ వచ్చినవి వివిధ జాతులవారున్న పలు దేశాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందినవి జాతి వివక్షతాభావాలు ఎక్కువైనవి. వలస వ్యతిరేక భావాలూ, ఆలీనభావాలూ ఎక్కువైనవి. వీటన్నింటికీ తోడు ఐరోపావిడి, ఇవన్నీ కామన్‌వెల్తు ఐక్యతకు ఒకవిధంగా ఆవరోధాలు వీటినుంచిమనం అధిగమించ గలమా?"

"అధిగమించగలము. అయితేయుగ సంధ్యలు ఎప్పుడు కష్టంగానే ఉంటవని గుర్తించాలిమనం. ఈనాడు అనుల్లంఘనీయంగా, మొయ్యలేనివిగా కనిపించే చిక్కులు పరిణామములో వచ్చేవేనని గ్రహించడం అవసరము. చరిత్రలో ఎప్పుడో ఒకప్పుడు మనందరికీ కలుగుతుంది ఇటువంటి అనుభవము. గొప్ప సామ్రాజ్యం ఒకటి స్వతంత్ర రాజ్యాల సంఘముగా మారినది. దానిలో మనకుగల విశ్వాసానికి ఈ చిక్కులు సంవత్సరాలు పరీక్షవంటివి.

"యుద్ధంలో సమైక్యంగా నిలబడడంద్వారా ప్రపంచాన్ని రెండుసార్లు కాపాడినది కామన్వెల్తు. ఒకదానిసమస్యలను మరొకరు నిజంగా అర్థంచేసుకొని ఒకరి ఆశయాలను మరొకరు హుందాగా ఆకళింపు చేసుకొని శాంతికోసం సమైక్యంగా వ్యవహరించడంలో ప్రపంచమంతటికీ ఆదర్శ ప్రాయంగా వ్యవహరించే లక్ష్యసాధనకు దీక్షవహించుదాము. వివిధ జాతులవారితో అనుభవం కలిగిన వివిధ జాతులవారి సహకారం పొందుతున్న మనమే యీ పని చేయలేకపోతే మరెవరు చేయగలరూ?"

వియన్నాలోని భారత దౌత్య ప్రతినిధి మృతి

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 23

వియన్నాలోని భారత దౌత్యప్రతినిధి ఎ కె మిశ్రా లుమిశాల్ అధికంగా వాడటంవల్ల మరణించాడేకాని ఆతనికి ఎవరూ విషప్రయోగముచేయలేదని విదేశాంగ వ్యవహారాల స్టేటు మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ నేడు లోకసభలో తెలిపారు.

బంగారంఅక్రమరవాణాపైప్రశ్నలు వేయబడిన సందర్భంగా యీతని మృతి గూర్చి నేడు లోకసభలో మళ్ళీ ప్రస్తావన వచ్చింది

చెక్కపెట్టెలో బ్రతికిఉన్నమనిషి

హౌరాస్టేషన్‌లో

కనుగొనబడినవైనం

కలకత్తా, మే 23

మే 4వ తేదీన అతివిచిత్రమయిన పరిస్థితులలో మాయమైనహౌరాజనపథ్‌మిల్లుకార్మికుడొకడునిన్న హౌరా జంక్షన్‌లో ఒక చెక్కపెట్టెలో సజీవంగా కాన్పించాడు.

ఈ కార్మికుడు కానరాకుండున ఆ మిల్లు యజమానులు కార్మికుల మధ్య ఘర్షణ చెలరేగి మే 6వ తేదీన మిల్లు మూసివేసినదిగూడా ఉదయపురైళ్ళు స్టేషన్‌లోకి వచ్చిన తర్వాత రైల్వే స్పీకర్ ఒక చెక్కపెట్టె స్టేషనులోఒక మూల ఉండటం చూచాడు, దాన్ని ఎవరూతమదని చెప్పలేదు. ఆ పెట్టెలో నుండి సన్నగామూల్గు వినవడగా పోలీసులు దాన్ని పగులగొట్టి ఆ కార్మికుని భయటపడితీశారు లుంగీకట్టుకొనిఉన్న ఆవ్యక్తిపూర్తిగా తెలివిలోలేదు.ఆతన్ని ఆస్పత్రిలో చేర్చారు. యీ కార్మికుని పేరు నూరుల్ హుసేన్.

దక్షిణ రొడేషియాలో రాజకీయ సభల బహిష్కరణ

సాలిస్‌బరీ, మే 23

దక్షిణ రొడేషియాలో రాజకీయ బహిరంగ సమావేశాలను 8 వారాల పాటు బహిష్కరిస్తూ న్యాయ శాఖ మంత్రి నిన్న ఉత్తర్వు చేశాడు.

సాలిస్‌బరీ, యుంఖాలీ, మరాన్ డెల్లాస్ లందు విషమ సంఘటనలు జరిగినందున పై చర్య తీసుకోబడినట్లు అధికార ప్రకటనలో వెల్లడించబడినది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షత

తాను ఎన్నికయ్యే అవకాశాలు [redacted] ఇచరులాఖాన్

న్యూయార్క్, మే 23

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి అధ్యక్షునిగా తాను ఎన్నికయ్యే అవకాశాలు విశేషంగా ఉన్నవని పాకిస్తాన్ స్థిర ప్రతినిధి మహ్మద్ జఫరుల్లాఖాన్ ఇక్కడ తెలిపారు.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షతకు పోటీ చేయనున్న మరో అభ్యర్థిఅగు సిలోన్ ప్రతినిధి ప్రొఫెసర్ జి పి. మాలాశేఖర పాకిస్తాన్‌కు పొరుగు దేశముతో వివాదము ఉన్నందున దాని ప్రతినిధికి జనరల్ అసెంబ్లీ అధ్యక్షత లభించడం సముచితము కాదన్న అంశాన్నిప్రస్తావిస్తూ జఫరుల్లాఖాన్ సమితివివాదాల పరిష్కారానికి తోడ్పడే సంస్థ అని అన్ని వేళలా సమితి ముందుకు ఎట్టి వివాదాలయినా చర్చకు రాక తప్పదని అన్ని దేశాలకు మరో దేశముతో ఏవో పేచీలు వివాదాలు లేక పోతే దని అన్నారు.

ఒకవేళ డాక్టర్ మాలాశేఖర తమను మరియు కాశ్మీర్ వివాదాన్ని గూర్చే ప్రస్తావించి ఉండే పక్షములో 1958లో జనరల్ అసెంబ్లీకి శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఎన్నిక కాలేదా? అని ప్రశ్నించారు జఫరుల్లాఖాన్. ఇప్పటివలెనే అప్పుడు కాశ్మీర్ సమస్య సమితి పరిశీలనలో ఉన్నా పాకిస్తాన్ శ్రీమతి పండిత్ ఎన్నికకు ఆక్షేపణ తెలుపలేదన్నారు.

6వేల చైనా కాందిశీకుల తరిమివేత

హాంకాంగ్, మే 23

నిన్న చైనా సరిహద్దు నుండి హాంకాంగ్‌లోకి ప్రవేశించిన ఆరువేల కాందిశీకుల పోలీసులు తిప్పిపంపించారు.

కాందిశీకుల పట్ల సానుభూతికల వారితో ఘర్షణ పడటాన్ని నివారించేందుకై పోలీసులు కాందిశీకుల లారీలకు మారుగా రైళ్లలో సరిహద్దుల ఆవలికి పంపించారు. వీరిని వెళ్ళగొట్టడంలో ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగడంలేదు.

హరికథా కాలక్షేపము

(మా.వి)

నంగారెడ్డి, మే 23

నంగారెడ్డి గ్రామమందలి బ్రాహ్మణ వాడయందు యువజన సంఘముల ఆధ్వర్యమున రాందాస్ గోవిందభావే, గారిచే ఈనెల 18 నుండి16 తేదీ వరకు హరికథా కాలక్షేపము విజయవంతముగా జరిగినది చుట్టుపట్ల గ్రామాలనుండి గూడా వందలాది ప్రజలువచ్చి హరికథనువిని ఆనందించారు.

షోంఖే-ఇదౌలా సంప్రదింపులు

కటాంగా ప్రత్యేకతను రద్దుపరచడానికి

లియోపాల్డువిల్లి, మే 23

కటాంగా అధ్యక్షుడుమోంబే కాంగో ప్రధాని సిరిఆదౌలా కాంగో ప్రత్యేకతను అంతమొందించేందుకు నిన్న ఇక్కడ సంప్రదింపులుప్రారంభించారు. మోంబే స్వయంగా సమితి సైనికుల రక్షణను కోరకుండా ఆదౌలా ఇంటికి సంప్రదింపులకు వెళ్ళాడు ఈవిషయంపై ఇక్కడగల సమితి ప్రతినిధి రాల్ఫ్ బుంచ్ గూడా ఉన్నాడు.

గుజరాత్ ఆరోగ్య మంత్రిచే సురేంద్రనగర్ వైద్యశాలల సందర్శన

సురేంద్రనగర్, మే 23

రాజ్‌కోట్ డివిజన్ సురేంద్రనగర్, వాఢ్‌వాన్ నగరాలలోని ప్రభుత్వ వైద్యశాలలను గుజరాత్ ప్రజారోగ్య శాఖ మంత్రి నిన్న ఆకస్మికంగా సందర్శించి అందలి స్థితిగతులను స్వయంగా పరిశీలించారు.

శ్రీ వ్యాస్ మొన్న అహమదాబాద్‌నుండి యిచటికి వచ్చిన వెంటనే వైద్యశాలలకు వెళ్ళి వార్డులనుచూచుటేగాక రోగులను వ్యక్తిగతంగా కలిశాడు.

డాక్టర్లను, వైద్యశాలల సిబ్బందిని కూడ మంత్రి కలిశారు. రోగులు యెదుర్కొనుచున్న యిబ్బందులేవో వారికి మంత్రి తెలియజేశారు.

నాగ, తదితర ప్రాంతాలందలి మిషనరీల కార్యకలాపాలు

ప్రభుత్వం జాగరూకతతో నిఘా ఉంచిందని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 23

నాగ, తదితర ప్రాంతములందలి విదేశీ మిషనరీల కార్యకలాపాలపట్ల ప్రభుత్వము జాగరూకతతో నిఘాయుంచిందని నేడు లోకసభలో దేశీయాంగమంత్రి శ్రీలాల్‌బహద్దుర్ శాస్త్రి హామీ యిచ్చారు

సభ్యులడిగిన ప్రశ్నలకు శ్రీశాస్త్రి సమాధానమిస్తూ కొన్ని పాత మిషనరీలు యిరవై నాగ ప్రాంతంలోకుండవచ్చని. అవి తిరుగుబాటు నాగులతో యే రీతిలోను సంబంధం పెట్టుకోకుండ చూడాల్సిన బాధ్యత మనపైవున్నదని అన్నారు.

అంతకుముందు దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి ఒకసభ్యుని ప్రశ్నకు నాగ విద్రోహులతో యేవైన మిషనరీలు సంబంధం కలిగియున్న వేమో తెలియదని, కాని ఫిర్యాదులు వచ్చినపుడు పరిశీలించుట జరుగుచున్నదని సమాధాన మిచ్చారు

"నాగ ప్రాంతంలోని విదేశీమిషనరీల కార్యకలాపాలనుగూర్చివాగులు తెలియజేయాలని ప్రభుత్వము అభిస్తున్నదా?" అని శ్రీ మహావీర్ త్యాగి యెత్తి పొడిచినట్లు ప్రశ్నించగా శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కల్పించుకొని ఈ విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా మండాలని శ్రీత్యాగి మాటించుట సబబేనని, నాగులనుండి వచ్చుఫిర్యాదులపైనే మన మాధారపడియుండుట లేదని అన్నారు.

శ్రీప్రకాశ్‌వీర్ శాస్త్రికి దేశీయాంగ మంత్రి సమాధానమిస్తూ విదేశీ ప్రభుత్వాల పేరుతో రిజిష్టరు చేయబడిన తమ ఆస్తులను భారత ప్రభుత్వానికి మారుస్తామని విదేశీమిషనరీలు తెలిపినవని, అట్టి రిజిస్ట్రేషన్లకు స్టాంపుడ్యూటిని మినహాయించాలని విదేశీచర్చిల రాసులు కోరిందని, యీవిషయంలో తగు సహాయంచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను దేశీయాంగ మంత్రిత్వము కోరిందని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నూటికి నూరుపాళ్ళు, మరో రాష్ట్ర ప్రభుత్వం 50శాతం డ్యూటిని మినహాయించాయని చెప్పారు.

థాయిలాండ్‌కు కెనడా సైనికుల పంపదు

డిఫెన్ బేకర్ స్పష్టీకరణ

టోరెంటో, మే 23

థాయిలాండ్‌కు సైనికుల పంపే ఉద్దేశ్యం కెనడాకు లేదని కెనడా ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నేడు తెలిపారు.

పత్రికా విలేకరులు వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కెనడాకు ఆ ప్రాంతం గూర్చి ఎట్టి జ్ఞాన్యత లేదని అందులోను సైన్యాన్ని పంపదలవడంలేదని చెప్పారు.

అల్జీరియా నుండి ఫ్రాన్సుకు తరలి వెళ్ళువారి సంఖ్య

రోజురోజుకు పెరుగుచున్నట్లు

వర్తమానం

అల్జీర్స్, మే 23

నిన్నటి అల్జీరియా ముష్కరదాడిలో 27 గురు మరణించారని, అందు 6 గురు స్త్రీలతోసహా మొత్తం81మంది ముస్లిములని సైనిక వర్గాల ద్వారా తెలిసింది. ఇది యిలా వుండగా అల్జీరియానుండి ఫ్రాన్సుకు తరలిపోవుచున్న యూరోపియన్ల సంఖ్య రోజురోజుకు పెరుగుచున్నది

తూర్పు అల్జీరియాలోని లోన్ నుండి 50ముస్లిములతోపాటు మొత్తం 650 మంది మర్సైల్స్‌కు వెళ్ళారు.

ఒరాన్‌లోని ఏర్ ఫ్రాన్స్ ఏర్ లైన్స్ కార్యాలయంలో యూరోపియన్లు ఫ్రాన్సుకు టికెట్లు బుక్ చేసుకొనుచుండగా రహస్య సైనిక సంస్థ సభ్యుడొకడు కార్యాలయంలో ప్రవేశించి తుపాకి కాల్పులుజరిపిలోకిపాగించాడట. కార్యాలయం నుండి అతడు తిరిగివెళ్తూ మరోసారి యీ విధంగా కాలుస్తానని బెదిరించాడట.

పోలీస్ నిన్న మరో 7గురుయూరోపియన్ల శవాలనుకూడ కనుగొన్నది

కాశ్మీర్ సమస్య

జూన్ నెలకు వాయిదాపడే

అవకాశం

న్యూయార్క్, మే 23

భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చను జూన్ నెలకువాయిదా వేయాలన్న భారత ప్రతిపాదనను బలపరచ యునైటెడ్ స్టేట్సు అంగీకరించిందని ఇక్కడయు.ఎస్.స్టేట్‌డిపార్టుమెంట్ నిన్న పాత్రికేయవర్గాలద్వారా తెలుస్తున్నది. భద్రతా మండలిలో యునైటెడ్ స్టేట్సు అనుయాయి రాజ్యాల సంఖ్య అధికంగా నున్నందున కాశ్మీర్ పై చర్చ భారతదేశం కోరినటుల వచ్చే నెల ఆఖరువరకు వాయిదాపడే అవకాశం ఉన్నది

ప్రతం పర్యాయం భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చినప్పుడు భారతదేశాన్ని సోవియట్ యూనియన్, రుమేనియాలు బలపరచినవి.

కలకత్తాలో వైద్య విద్యార్థుల సమ్మె

కలకత్తా, మే 23

యూనివర్సిటీ ఆవరణలో పోలీసులు నిన్న అనుసరించిన విధానాలకు ఆక్షేపణను తెలుపుతూ కలకత్తా నగరములోని వైద్యకళాశాలలుమరియు విద్యాలయాల విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు

నేడు వైద్య విద్యార్థులంతా ఊరేగింపుగా యూనివర్సిటీ క్యాంపస్ వరకువెళ్ళి తమ భవిష్యత్ కార్యక్రమాన్నిగూర్చి చర్చించుకున్నారు.

వచ్చే మార్చి ఆఖరుకు నల్లగొండకు మంచినీటి సౌకర్యం

మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. వెంకటనారాయణ ప్రకటన

నల్లగొండ, మే 23

నల్లగొండ పౌరులకు మంచి నీటి సౌకర్యము కల్పించుటకై రూపొందించిన పథకము అనుమతి తీసుకోబడినదని. దీనికి రాష్ట్ర ప్రభుత్వము రూ. 15 09 లక్షలు మంజూరు చేసిందని స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. వెంకట నారాయణ యిక్కడ వెల్లడించారు. 6 మైళ్ళ పొడవున మెయిన్ పైపులైనులు నిర్మించుటకు రూ. 8.25 లక్షలు మొత్తం వెచ్చించబడిందని ఆయన చెప్పారు. నల్లగొండకు 10 మైళ్ళదూరంలోవున్న కంగల్ నదినుంచి నీరు పంపుచేయబడుతుందని మంచి నీటి సరఫరా పథకం అనులు 1958 మార్చి ఆఖరుకు పూర్తికాగలదని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ తెలియచేశారు.

1962-63 లో నల్లగొండ పట్టణ వాసులకు యీ క్రింది సౌకర్యాలు కల్పించుటకై రూ. 2 11 లక్షలు మొత్తం వెచ్చించబడుతుందన్నారాయన.

నురుగు నీటిపారుదల యేర్పాట్లు నూతుల మరమ్మతులు, పబ్లిక్ పాయిఖానాలు, అంటువ్యాధుల నిరోధక చర్యలు, వీధి దీపాల సంఖ్య పెంచుట కొత్త పార్కులు నిర్మించుట మొదలైనవి పైసౌకర్యాలలో చేరివున్నాయి. నగరంలో పారిశుద్ధ్య యేర్పాట్లు తృప్తికరంగా వుండేటట్లు మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధతీసుకొని కృషిచేస్తున్నదని చైర్మన్ శ్రీ వెంకటనారాయణ చెప్పారు.

కాశ్మీరులో ప్రధాని నెహ్రూ

శ్రీనగర్, మే 23

నిన్న కాశ్మీరుప్రధానిబక్షిగులామ్ మహ్మద్ వెంట ప్రధాని నెహ్రూఇక్కడికి విరిమైళ్ళ దూరములోగల చాచిగామ్ ఫారెస్టు లాడ్జుకు వెళ్ళారు వీరిద్దరు సాయంకాలం అచ్చట గడిపారు వీరిద్దరు కాశ్మ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మే 25 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: దేవీస్తుతి కీర్తనలు, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా., 7-15 గాంధీమార్గము, 7-30 టి కె రంగాచారి, 8-00 ఆం-వా., 8-15 హిం-వా., 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగశాఖీ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి కేంద్రం). 1-00 స్త్రీసంసార్ (హిందీ), 1-30 ఆర్.జి. హోనావర్: దిల్రుబా, 1-50 తె-వా., 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఉ-వా., 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా., 7-15 గాంధీపథ్ (హిందీ), 7-30 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాసునుండి కేంద్రం). 8-55 (ఢిల్లీనుండి కేంద్రం), 9-00 ఆం-వా., 9-15 ఉ-వా., 9-30 నాటిక (విజయవాడనుండి కేంద్రం), 9-45 నాటిక (ఉర్దూ) 10-15 ఆర్.జి. హోనావర్: దిల్రుబా, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 కదంబం, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 మేక్ హులు స్పేస్ సాహెబ్: క్లారినెట్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 ఆం వా., 9-15 యెంకిపాటలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 వయోలిన్ యుగళం: యు. కృష్ణమూర్తి, ఎస్. శ్రీరామశర్మ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-35 భక్తిరంజని: (హైదరాబాదునుండి కేంద్రం), 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా., 7-15 గాంధీమార్గము (హైదరాబాదు నుండి కేంద్రం), 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా., 8-15 హిం-వా., 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 తిరుపతి పొన్నారావు: వయోలిన్, 1-30 యుగళ గీతావళి, 1-50 తె-వా., 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ (మద్రాసునుండి కేంద్రం), 9-00 ఆం-వా., 9-15 యెంకిపాటలు: (హైదరాబాద్ నుండి కేంద్రం), 9-30 మెయిల్ ప్రయాణము నాటిక రచన: ఎస్. హనుమంతరావు: వయోలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఊరగాయలకు
పరిశుభ్రమైన
కారపు పొడి
సరసమైన ధరలకు లభించును.
మేఘజీ జీవరాజ్ షా
బేగంబజార్, హైదరాబాద్
ఫోన్: 4294.
(Saba.)

ప్రజారోగ్య శాఖ- ఆంధ్రప్రదేశ్

1962 జూలై 1 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియెట్ మిడ్ వైఫరీ- కం- హెల్త్ విజిటర్ల శిక్షణ కోర్సులో చేరడానికై స్త్రీ అభ్యర్థినుల నుంచి నిర్ణీతఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులు సీలోఫర్ ఆరోగ్యపాఠశాల, హైదరాబాద్, హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల, విశాఖపట్నంలోని సూపరింటెండెంట్లకు 11-6-1962 తేదీ నాటికి చేరాలి.

1. కనీస విద్యార్హతలు:-

మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష, యస్. యస్. యల్. సి. లేదా దానికి సమానమైన పరీక్షకు కూర్చున్న అభ్యర్థినుల దరఖాస్తులు కూడా పరిశీలింపబడుతవి.

2. వయస్సు 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వుండాలి.

3. శిక్షణశాలలో అభ్యర్థినులు పాఠశాల భవనాలలో నివసించాలి.

4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభ్యర్థినులు మాత్రమే అర్హులు.

5. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థినులు దొరకనపుడు ఇతర రాష్ట్రాల అభ్యర్థినుల విషయం పరిశీలించబడుతుంది.

6. శిక్షణ పూర్తయినాక హెల్త్ విజిటర్లుగా నియమింపబడినవారికి రూ. 125-180 లు వేతనం ఇవ్వబడుతుంది.

7. ఈ శిక్షణకోర్సులో చేరగోరే వారు దరఖాస్తు ఫారాలకై పైన ఒకటవ పేరాలో తెలిపిన వారికి 15 న. పై. ల తపాలా బిళ్లలంటించిన స్వంత చిరునామాగల తొమ్మిదంగుళాల పొడవు గల కవరును పంపాలి. దరఖాస్తు ఫారానికై ఒక రూపాయిని మనీఆర్డరు చేయాలి.

8. అభ్యర్థినులు నిర్ణాయక సంఘం ముందు జరిగే ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులతో హాజరు కావాలి. దరఖాస్తులు చేరిన తర్వాత ఇంటర్వ్యూ జరిగే తేదీని తెలియపరుస్తారు.

ఘులాం అహమ్మద్,
డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

హైద్రాబాదు జిల్లా పంచాయతీ సమితుల్లో పరిశ్రమల కార్యక్రమం ప్రగతి

హైద్రాబాద్, మే 28

మోమిన్‌పేట పంచాయతీ సమితిలోని కొత్తపల్లి పరంగుల పారిశ్రామిక సహకార సంఘము రు. 832.35 విలువగల ముడిసరుకును కొన్నది. ఈ సొమ్ము క్రిందటి సంవత్సరం సాంఘిక సంక్షేమశాఖ ఇచ్చిన రు 1,000 లనుంచి ఖర్చు చేయబడినది. ఈసంవత్సరము యీ సంఘము వస్తూత్పత్తిని ప్రారంభించినది. పంచాయతీలు, ప్రాథమిక పాఠశాలల వ్యక్తులు దీని ద్వారా కుర్చీలు మున్నగుసామానును చేయించుకుంటున్నారు. ఈసంఘము, వడ్రంగములో సమష్టి సౌకర్య కేంద్రం సహాయాన్ని పొంది చక్కగా పురోగమిస్తున్నది. 1962 మార్చిలో ఈ సంఘము సభ్యులు 9 మంది, పరిశ్రమలకు ప్రభుత్వ సహాయ చట్టంక్రింద, ఒక్కొక్కరు రు. 100 చొప్పున అప్పును పొందారు. ఈ సంఘ సభ్యులలో మరొక 11 మంది సాంఘిక సంక్షేమ శాఖచే ఒక్కొక్కరు రు. 50 చొప్పున గ్రాంటును పొందారు.

1962 మార్చిలో మోమిన్‌పేట సమూహాలోనున్న, చర్మ పారిశ్రామిక సహకార సంఘము ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామపరిశ్రమలబోర్డు నుంచి రు. 18,750 ఆర్థిక సహాయాన్ని పొందినది. ఇప్పుడు, సమూహాలోనున్న కర్మాగార నిర్మాణం, పరికరాల కొనుగోలు చేపట్టబడును.

బెల్లం పరిశ్రమాభివృద్ధికి దోహదం చేసి చెరుకు ఉత్పత్తి దారులకు, చెరుకు గానుగల సరఫరాద్వారా తోడ్పడుటకై మార్పల్లి బెల్లం ఉత్పత్తిదారుల పారిశ్రామిక సహకార సంఘము యేర్పాటు చేయబడినది ఈ సంఘములో 18 మంది సభ్యులున్నారు రు. 165-59 న పై. వాటా మూలధనము క్రింద సేకరించబడినది ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామపరిశ్రమలబోర్డు రు 5 న రు. 10,187,50 న. పై. అప్పును రు. 1,000 పన్నిడిని నుంచూరు చేసినది రు. 9,000 లకు 20 ఎడ్లుతో నడిచే గానుగలు ఇదివరకే సరఫరా చేయబడినవి.

కలీఖోడ్ గ్రామ తోలుపదును, చర్మ పారిశ్రామిక సంఘానికి, చర్మం ఒలుపు కేంద్రం ఏర్పాటుకై మంజూరి లభించినది. ఇందు నిమిత్తము దీనికి రు. 7,420 ఆర్థిక సహాయం లభించినది

కొత్తపల్లిలో వడ్రంగములో సమష్టి సౌకర్య కేంద్రము 8-4-62న ప్రారంభమైనది. ఇది అప్రాంతపు వడ్రంగులకు తోడ్పడుటకు, ఉత్తమ పద్ధతులతో వ్యాపారము నడుపుటను వారికి చూపుటకు ఉద్దేశించబడినది.

ఈ కేంద్రంలో, ప్రదర్శనా పరియోజనాలకయి ఆధునికపరికరాలు, కలప పైపలుపున్నవి కొత్తపల్లిలోవడ్రంగుల సహకార పారిశ్రామిక సంఘం కూడ ఒకటి రిజిస్టరయినది. ప్రస్తుతం యీ సంఘ సభ్యులు ఈ కేంద్రంలో పనిచేస్తూ మెయింట్రీ సహాయముతో పూర్తి లాభమును పొందుతున్నారు. ఈ కేంద్రంలో అప్పుడే కొన్ని కుర్చీలు మున్నగుసామగ్రి తయారయినది.

12 మంది మాజీ శిక్షితులున్నారు అప్పుడప్పుడు వారి శిక్షణానంతర చరిత్ర పరిశీలించబడుతూ ఉంటుంది. ఒకరు హైద్రాబాద్‌లోని ముషీరాబాదులో విద్యుచ్ఛక్తితో పనిచేసే మగ్గాలలో ఉన్నతశిక్షణ పొందుతున్నారు. అధునిక చేతిపరికరాల సరఫరాకయి నలుగురు మాజీశిక్షితులు- యిద్దరు వడ్రంగులు, యిద్దరు కమ్మరులు- నుంచి దరఖాస్తులు స్వీకరించబడినవి. దరఖాస్తుదారులకు 50 శాతం సబ్సిడీ యివ్వబడినది. ఈసొమ్ము మంజూరుచేయబడినది ఈ చేతివనివారు తమ 50 శాతము సొమ్మును పంపినవెంటనే వారికి పరికరాలు సరఫరా చేయబడతవి.

ఈ సంవత్సరం చివరి మూడు నెలల్లోను ఒక సంచారనడవారు నేతప్రదర్శన యూనిట్‌ను ప్రారంభించాలనిసంకల్పం ఈయూనిట్టుకు అవసరమయిన పరికరాలు మున్నగువన్నీ మార్చినెలలో కొనబడినవి. కొత్తబడ్జెట్ విడుదల అయినపిమ్మట అనతికాలంలోనే యీ సరఫరా అమలుపరచబడుతుంది.

విశాఖపట్నం పంచాయతీ సమితిలో, పరిశ్రమల కార్యక్రమం క్రింద రూ 1,292 వాటా మూలధనంతో 125 మంది కొత్తసభ్యులు చేర్పించబడ్డారు. రూ. 7,800 వరకు అప్పులు యివ్వబడినవి. 2 కొత్తతోలు పదును "పిట్సు" ప్రారంభించబడినవి. వడ్రంగంలో సమష్టి సౌకర్య కేంద్రం ఒకటి యేర్పాటుచేయబడినది. కాని ఒక సంవత్సరం తర్వాత అది మూసివేయబడినది. ఎల్లోర్సా ప్లేటింగ్ లో మరొక సమష్టి సౌకర్య కేంద్రం నెలకొల్పబడినది.

హుయూర్‌నగర్ జిల్లాలో గ్రామకుంభకార పరిశ్రమకు సంబంధించిన సంచార పథకం 31-12-1960 నుంచి పనిచేస్తూ 5 గ్రామాలలోని 42 మంది చేతివారికి శిక్షణయిచ్చినది. ప్రస్తుతం యీ పథకం నరూర్ నగర్‌లో అమలుజరుగుతున్నది.

ఈ జిల్లాలో నవారు నేత సంచార పథకం 5-12-60 నుంచి అమలులో నున్నది. దీనిక్రింద 7 గ్రామాలలోని బాజాపు 72 మంది చేతివనివారికి శిక్షణ యివ్వబడినది. అప్పుడీపథకం లింగోజిగూడెంలో అమలు జరుగుతున్నది-

కంబళ్ళ నేతలో ప్రదర్శన శిక్షణ మాతన పథకం కోహెడలో, ఒకబోధకునితో పని ప్రారంభించినది. ఇందులో 12 మంది చేతి పని వారు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ. 20 స్టయిపెండు యివ్వబడుతుంది. ఇంతవరకు వారు 8 పచ్చడాలను, 4 గొంగళ్ళను 4 కంబళ్ళను, 15 మఫ్లర్లను తయారుచేశారు.

మల్కాజిగిరిలో ఒక సబ్బుల తయారీ సహకార సంఘం, కొత్తపేటలో కుంభకారుల పారిశ్రామిక సహకార సంఘం ఒకటి యేర్పాటు చేయబడినవి, గ్రాంటులు, అప్పుల మంజూరికై ఖాదీబోర్డు సమ్మతి లభించిన వెనుక యీ సంఘాలు రిజిష్టరు చేయబడతవి. బాజేంద్రనగర్‌లో, అల్వాల్ సాయిబాబా తోలుపదును పారిశ్రామిక సహకార సంఘం అనే పేరుతో ఒక పారిశ్రామిక సహకార సంఘం యేర్పాటు చేయబడినది. అదే నమూనా తోలు పదును కర్మాగార నిర్మాణం పనిని పూర్తి చేసి 1961 అగస్టులో పనిప్రారంభించినది.

మిఠాపాడులోని సమష్టి సౌకర్య కేంద్రం సహకార సంఘంగా నూర్పబడినది. అక్కడి యంత్రాలను సైకిల్ భాగాల తయారీకై పనియోగించుకొనుటకు సభ్యులకు అనుమతి యివ్వబడినది

తాండూరు జిల్లాలో గాంధీమూసె పారిశ్రామిక సహకార సంఘానికి రూ. 16 15 లు అప్పుక్రింద రూ 2,000 గ్రాంటు క్రింద మంజూరు చేయబడినవి. ముదిరాజుపోపు తయారీ పారిశ్రామిక సహకార సంఘానికి రూ 10,200 అప్పుగాను, రూ 6.1 గ్రాంటుగాను మంజూరు చేయబడినవి.

1961-62 లో బషీరాబాదు గ్రామంలో కమ్మరి వ్యాపారంలో ఒక సమష్టి సౌకర్య కేంద్రం తెరువబడింది స్త్రీలకు శిక్షణ నిచ్చుటకై పంచాయతీ సమితి ప్రాంతంలో నవారు నేతలో ఒక సంచార ప్రదర్శన యూనిట్టు ప్రారంభించబడినది. కుంభకారులకు శిక్షణ నిచ్చుటకై గ్రామ కుంభకార పరిశ్రమలలోకూడ ఒక సంచార ప్రదర్శనా యూనిట్టు ప్రారంభించబడినది.

కలకత్తాలో విద్యార్థులు పోలీసుల ఘర్షణ

50 మంది విద్యార్థులకు గాయాలు, సూర్గురి అరెస్టు

కలకత్తా, మే 29

నిన్న సాయంత్రము కలకత్తా విశ్వవిద్యాలయము లయట జరిగిన ఘర్షణలో 50 మంది విద్యార్థులకు రెండు డజనుల పోలీసులు ఒక పోలీసు అసిస్టెంట్ కమిషనర్‌కు గాయాలు తగిలాయి.

దాదాపు ఆరువందల విద్యార్థుల సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జిచేశారు, బాష్పవాయువును ప్రయోగించారు గాయపడిన వారు ఆస్పత్రులలో చేర్చబడినారు. ఈ సందర్భముగా పోలీసులు వంద మంది విద్యార్థుల అరెస్టు చేశారు.

ఈనెల 29వ తేదీన ఎం బి బి ఎస్. విద్యార్థుల పరీక్షలు ప్రారంభము కావనుండగా యూనివర్సిటీవిద్యార్థుల సమూహం వైస్‌ఛాన్సలర్‌ను ఆతని స్టాఫ్‌చుట్టు మూగినారు లయటికి వెళ్ళకుండాచేసి ఈ పరీక్ష తేదీని మార్పు చేయుమని కోరింది. దానిపై వైస్ ఛాన్సలర్ పోలీసును పిలవాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితి అదుపులో ఉన్నదని చెప్పబడుతున్నది.

భారతదేశానికి బాధకలిగించుటకే అమెరికా సహాయంకోత

ఆర్థికాభ్యున్నతిని భంగపరచు ఉద్దేశంమాత్రంలేదట

న్యూయార్క్, మే 28

అమెరికా-భారత దేశానికివ్వనున్న సహాయంలో 25 కు బదులు 20 శాతం తగ్గిస్తూ సెనేట్ విదేశీ సంబంధాల సంఘం యీ సంవత్సరం యెంత సహాయమిస్తున్నారో వచ్చేసంవత్సరం గూడ అంతే యిచ్చుటకు నిర్ణయించినందున కాంగ్రెస్ సభ్యులు భారత దేశానికి బాధకలిగించనుద్దేశించారు కాని ఆర్థికాభ్యున్నతికి మిక్కిలి హాని [redacted] పరిశీలకులు దౌత్యవర్గాలు భావిస్తున్నవి.

ఇంతకు ముందు సహాయమును తగ్గించుటకు నిర్ణయం తీసుకున్నపుడు గోవా, కాశ్మీర్, రష్యానుండి ఎమ్. ఐ. జెట్ విమానాల కొనుగోలు యత్నం మొదలైన సమస్యలు భారత దేశానికి వ్యతిరేకంగా పనిచేసినవి. ఈ పర్యావరణమూడ పైనున్నవి లేక భారత - రష్యాల మధ్యనున్న సంబంధాలన్నీ సహాయం తగ్గించుటకు కారణభూతమైనవి.

భారతదేశం చైనావల్ల పొందుచున్న యిబ్బందుల దృష్ట్యా అమెరికాతో చెలిమి చేయవచ్చని యింతవరకున్న ఆశలు అడుగంటినవి. భారత-చైనాలు కలహించుకోగా యుద్ధానికూడదిగవచ్చు అయినా రష్యాతో స్నేహసంబంధాలకు భంగమేమాత్రం కలుగదు. రష్యా, అమెరికా విధానాలు భారతదేశంలో కలియవచ్చు కాని దానిని అంగీకరించుటకు వీలు లేదని ఒక పరిశీలకుడన్నాడు.

కార సంఘం ఒకటి యేర్పాటు చేయబడినవి, గ్రాంటులు, అప్పుల మంజూరికై ఖాదీబోర్డు సమ్మతి లభించిన వెనుక యీ సంఘాలు రిజిష్టరు చేయబడతవి. బాజేంద్రనగర్‌లో, అల్వాల్ సాయిబాబా తోలుపదును పారిశ్రామిక సహకార సంఘం అనే పేరుతో ఒక పారిశ్రామిక సహకార సంఘం యేర్పాటు చేయబడినది. అదే నమూనా తోలు పదును కర్మాగార నిర్మాణం పనిని పూర్తి చేసి 1961 అగస్టులో పనిప్రారంభించినది.

మిఠాపాడులోని సమష్టి సౌకర్య కేంద్రం సహకార సంఘంగా నూర్పబడినది. అక్కడి యంత్రాలను సైకిల్ భాగాల తయారీకై పనియోగించుకొనుటకు సభ్యులకు అనుమతి యివ్వబడినది

తాండూరు జిల్లాలో గాంధీమూసె పారిశ్రామిక సహకార సంఘానికి రూ. 16 15 లు అప్పుక్రింద రూ 2,000 గ్రాంటు క్రింద మంజూరు చేయబడినవి. ముదిరాజుపోపు తయారీ పారిశ్రామిక సహకార సంఘానికి రూ 10,200 అప్పుగాను, రూ 6.1 గ్రాంటుగాను మంజూరు చేయబడినవి.

1961-62 లో బషీరాబాదు గ్రామంలో కమ్మరి వ్యాపారంలో ఒక సమష్టి సౌకర్య కేంద్రం తెరువబడింది స్త్రీలకు శిక్షణ నిచ్చుటకై పంచాయతీ సమితి ప్రాంతంలో నవారు నేతలో ఒక సంచార ప్రదర్శన యూనిట్టు ప్రారంభించబడినది. కుంభకారులకు శిక్షణ నిచ్చుటకై గ్రామ కుంభకార పరిశ్రమలలోకూడ ఒక సంచార ప్రదర్శనా యూనిట్టు ప్రారంభించబడినది.

పారిశ్రామిక సహకార గృహనిర్మాణ సంస్థ

ప్రాగాటూల్స్ సిబ్బంది సంఘంచే యేర్పాటు

హైద్రాబాద్, మే 28

ప్రాగాటూల్సు సిబ్బంది సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగినసంస్థ తొలి సర్వసభ్య సమావేశంలో రూ. 10 లక్షలు మూలధనంతో ప్రాగాటూల్స్ సిబ్బంది పారిశ్రామిక సహకార గృహనిర్మాణ సంస్థను నెలకొల్ప నిశ్చయించబడినది ఈ సందర్భంలో శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ సహాయంతో ప్రాగాటూల్స్ సంస్థలో పనిచేయు కార్మికుడు స్వంత యింటిని నిర్మించుకొనే అవకాశ మేర్పడుటకు యీ సహకార సంస్థదోహదం చేయగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. గృహనిర్మాణానికి అయ్యే ఖర్చులో 25 శాతాన్ని సబ్సిడీగాను, 65 శాతం హౌసింగ్ స్కీం అనులుకుబుణంగాను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన వివరించారు. ప్రాగాటూల్స్ సిబ్బంది సహకార గృహనిర్మాణ సంస్థ స్వల్ప వేతనాదారులకు మధ్యతరగతి ఆదాయపరులకు అందుబాటులో వుండేఇండ్లను నిర్మిస్తుంది. ప్రాగాటూల్స్ ఎంప్లాయిస్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సంస్థ పాలక వర్గానికి యీ క్రింది వారు యెన్నికైనారు అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి. పార్థసారథి, అర్జునరావు ప్రధాన, సంయుక్త కార్యదర్శులు ఎం.ఎ. రజాక్, మహబూబ్ హుసేన్, కోశాధికారి ఎస్. అలీ, మరో 9 మంది సభ్యులుగా యెన్నికైనారు.

ప్రాగాటూల్స్ ఎంప్లాయిస్ యూనియన్, కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మ్యూచుయల్ బెనిఫిట్ ఫండ్ సొసైటీ, కాంటీన్ మొదలైనవాటిని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ పాలక వర్గ సహకారంతో నిర్వహిస్తున్నది

కంట్రిబ్యూటరీ పెన్షన్ సర్వీసుపథకం

వర్తమాన ఆర్థిక సంవత్సరాంతానికి బొంబాయిలో అమలు

న్యూఢిల్లీ, మే 28

కేంద్ర నౌకరుద్యోగుల కంట్రిబ్యూటరీ పెన్షన్ సర్వీసు పథకము వర్తమాన ఆర్థిక సంవత్సరాంతం లో గా బొంబాయికి విస్తరింపబడవచ్చునని ఢిల్లీలో ఈపథకం పెన్షనర్‌లకు గూడ వర్తింపబడుతుందని ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ డి ఎస్. రాజా నిన్న లోక సభలో ఇద్దరు సభ్యులకు సమాధానమిచ్చారు.

ఆర్థిక యిబ్బందులవల్ల పథకాన్ని కలకత్తా, మద్రాసు నగరాలకువర్తింపజేయుటకు వీలుపడలేదని పథకాన్ని బొంబాయిలోనమలు పరచుటకుమూడవ ప్రణాళికలో రు- 80 లక్షలు కేటాయించబడినవని. మద్రాస్, కలకత్తాలకు గూడ వర్తింపజేసిన రు- 4 కోట్లు ఖర్చగునని ఆయన చెప్పారు-

ముఖ్యమంత్రి జన్మదినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీ

(స్వ-పి-)

ఖమ్మం, మే 28

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రియతమ నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి 50 వ జన్మదినోత్సవ సందర్భముగా ఖమ్మంజిల్లా రచయితల సంఘ పక్షాన ఉర్దూ, తెలుగు భాషలలో ఒక వ్యాసరచన పోటీని నిర్వహించడానికి తలపెట్టబడినది శ్రీ సంజీవరెడ్డిగారి జీవితవిశేషాలను, సేవావిధానాన్ని వ్యక్తపరచే ఉత్తమ వ్యాసమునకు బహుమతి కూడా నిర్ణయించబడింది.

రచయితల సంఘ అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన జరిగిన సంఘ కార్యవర్గ సమావేశములో పై విధముగా నిర్ణయించబడింది వ్యాసాలు ఈనెల 25 వ తేదీ వరకు స్వీకరించగలరని శ్రీ మోరియా అన్నారు.

యు. పి. శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

గోరఖ్‌పూర్, మే 28

బస్తీ-గోరఖ్‌పూర్, దియోరియా స్థానిక సంస్థల నియోజక వర్గమునుండి ఉత్తరప్రదేశ్ శాసన మండలికి శ్రీ రాధారామన్ ఫాన్ (కాం) యెన్నిక అయ్యారు. పోటీచేసిన పి. ఎస్. పి. అభ్యర్థి ఓడిపోయాడు.

సాంతమేరియా జైలులో ఖైదీల తిరుగుబాటు

మాడ్రిడ్, మే 28

సాంతమేరియా జైలులోని ఖయిదీలు నిన్న తిరుగుబాటు జరిపి జైలును వశపరచుకున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది

జైలుఅధికారులనుఖయిదీలు కదలనీయకుండా నిర్బంధించారని కూడా ఆ వర్గాలద్వారా వెల్లడయింది.

నిన్న సాయంత్రము 8 గంటలకు కొందరు ఖయిదీలు తిరుగబడి జైలు గదులలోకి వెళ్లుటకు నిరాకరించారని, తిరుగబడిన ఖయిదీలు యిద్దరు జైలుఅధికార్లనుగాయపరచారని, అందోళనకరికి క్రీడమైన గాయాలు తగిలినవని సెవిల్లే సెయిఖ్‌లోని బాధ్యతాయుత వర్గాలు తెలిపినవి

మధ్యరాత్రివరకు గూడా పరిస్థితి యధారీతి యుండింది. కర్డోబా జైలులో అల్లరి చేసిన కొందరు ఖయిదీలను యీమధ్య సాంతమేరియా జైలుకు మార్చుటవల్ల ప్రస్తుత పరిస్థితి యేర్పడిందట.

కొన్ని మాసాలక్రితం కొందరు ఖైదీలు గోడక్రింది నుండి సొరంగం త్రవ్వి సాంతమేరియా జైలు నుండి తప్పించుకు పోగా అందు నలుగురిని తిరిగి అరెస్టు చేశారు. జైలులో తిరుగుబాటు జరిగినట్లు బయటికి చిహ్నాలేవీ అగుపించలేదు. జైలు సమీపమున మేలా యొకటి జరుగుతునే యుండింది.

రాకపోకలు

భవనాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీమీర్ అహమ్మద్ అలీఖాన్ మే 29 వ తేదీ సాయంత్రం 7.35 గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్ళారు. నెల్లూరు, కృష్ణపట్నంలేవు. కాకినాడ, విశాఖపట్నంలో పర్యటించి మే 31 వ తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు.

.....

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, మే 28
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్రులు బియ్యం	55-00 58-00
గుజ్జులు	59-00 60-00
నెం. 19 నెంబర్లు	51-00 57-00
దొడ్డు బియ్యం	47-00 61-00
గర్కులు	52-00 59-00
వాసకాలాలు	55-00 57-00
బంగారు తీగెలు	66-00 68-00
గొట్టెబియ్యం	42-00 45-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	63-00 65-00
కొత్తనాంబర్లు	84-50 74-00
పాతనాంబర్లు	85-00 94-00
తుమ్మలు బియ్యం	57-00 58-00
పచ్చజొన్నలు	87-00 88-50
పచ్చజొన్నలు	38-00 41-00
తెల్లజొన్నలు	48-00 47-50
పసుపు	180-00 182-00
కందులు పెద్దవి	50-50 58-25
కందులు చిన్నవి	47-00 48-80
మినుములు	74-00 79-00
సెనగలు	45-00 45-50
పెసలు	51-00 53-50
కులవు	28-50 31-00
తెల్లం	48-00 49-00
మిరపకాయలు	145-00 280-00
చింతపండు	85-00 90-00
పుల్లగడ్డ	10-00 18-00
దుల్లగడ్డ	72-00 78-00
తల్లనువ్వులు	108-00 115-00
ఆముదాలు	58-00 63-50
ధనియాలు	53-00 64-00
నువులు	54-00 67-50
ఇలాతిచల్లు పెద్దది	102-00 104-00
ఇలాతిచల్లు నెం. 13	78-00 82-00
ఎస్.పి. గోధుమలు	55-00 61-00
ఎర్రమిల్ గోధుమలు	66-00 68-00
పట్టిగింజలు	84-00 88-00
కంచివువ్వు పెద్దది	69-00 71-00
ఆముదివువ్వు చిన్నది	65-00 66-00
పెరగవువ్వు	64-00 67-00
మిరపవువ్వు	105-00 106-00
పెరవువ్వు	72-00 74-00
పిప్పళ్లు కిలో 10 కిలో	18-62 18-75
కళ్ళుపెంక	25-00 26-00

వెండి, బంగారు ధరలు

సుబ్బారావు రామచంద్రయ్య
ఫోన్ నెం. 4860
హైద్రాబాదు, మే 22

బంగారం 10 గ్రా	127 25
లోక్ ఫిన్	127-60
వెండి	100-00
వెండి (100)	226-00
వెండి విల్లర	2-80

క్రిములను చంపే
'వాక్యూమ్ క్లీనర్'

లండన్, మే 28

ఆస్పత్రులలో ఒకరోగి శాలాకు వ్యాధి క్రిములు మరొక రోగికి వ్యాపించకుండా అరికట్టడానికి, క్రిములను చంపడానికి ఉపయోగపడే "వాక్యూమ్ క్లీనర్"ను బ్రిటన్‌లోని ఒక సంస్థ రూపొందించినది. ఈ యంత్రములో శక్తివంతమైన అల్ట్రావయిలెట్ దీపాలుంటవి. సెకండ్లలో కొన్ని లక్షల క్రిములను చంపే శాంతికిరణాలు ఆ దీపాల నుంచి ప్రసారమవుతవి. పెన్సిలిన్, స్ట్రెప్‌టోమిసిన్ వంటి వాటికి లొంగని క్రిములను ఈ "మృత్యు కిరణాలు" చంపుతవి.

నేడు
మ॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీ
శభాష్ రాముడు
తా: ఎన్. టి. రామారావు.
దేవిక, గిరిజ, గుమ్మడి, రేలంగి.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్
ఫోన్ నెం: 5936.

నేడే చూడండి:
విశ్వశాంతి పిక్చర్స్:
దశావతారములు
(తెలుగు)

సంగీతం: పామర్తి
దర్శకత్వం: పి.జి.మోహన్
రీగల్ రాహత్
ఖైరతాబాద్ ముషీరాబాద్
చిత్రా- సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
రామా- వరంగల్
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

8వ సంయుక్త వారం
బాబూ మూవీస్ వారి:
మంచి మనసులు



తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి రంగారావు, జానకి, హనుమంతి, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి.
నిర్మాత:- సి. సుందరం.
దర్శకుడు:
ఆదుర్తి సుబ్బారావు,
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
శ్రీనివాస్ అశోక్
వరంగల్. నిజామాబాద్.
శ్రీ ఫిల్మ్స్ విడుదల.

సౌందర్యం చక్కగా దువ్వుకొనుట వల్ల కలుగును

స్వస్తిక్
పెర్ ఫ్యూమ్డ్
కాస్టర్ ఆయిల్
శిరోజాలను సొగసుగా వుంచును
హెయిర్ స్టయిల్

స

1వ సంయుక్త వారం



అశోక్
హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

మనోహర్
సికింద్రాబాద్
ఆటలు: 6-0, 9-30.

మార్కండేయ
వరంగల్.

ప్రకటన

నేను హైదరాబాద్ దోమల్ గూడలోని మున్సిపల్ మార్కెట్ ఎదుట మున్సిపల్ నెం 1-2-55 గల 600 చ. గజములు (ఆరు వందల చదరపు గజములు) గల స్థలమును కొనుటకు నిశ్చయించుకొని యున్నానని ఇందు మూలమున సంబంధించిన వారందరికి తెలియజేయుచున్నాను.

కావున పైన పేర్కొనబడిన ఆస్తికి ఎవరికయిన ఏ విధమైన హక్కు, ఆక్షేపణలు వుండే యెడల అట్టి వారు వారము రోజుల లోపు రిగువ అడ్రసుకు వచ్చి నాతో సంప్రదించగలరు. గడువు దాటినతరువాత అమ్మకపు రిజిస్ట్రీ పూర్తి చేసుకోబడును తదుపరి ఎట్టి ఆక్షేపణలు చెల్లవేరవు.

(మహమ్మద్
ఇబ్రహీం యజ్దాని)
న్యూ ఆంధ్రా గవర్నమెంట్ & ప్రయివేట్ ఆక్షనీర్స్
8-6-27/1, బషీర్ బాగ్,
హైదరాబాద్- (ఆం. ప్ర.)
తేది: 28-5-1962.

శ్రావ్యమైన పాటలు విని ఆనందించండి

హస్నెవాలె తేరా జవాబ్ నహీ
* దాది అమ్మ మన్ జాన్
* మేరీ జానేకి బాత్ నా పూచో
* యే జిందగి ఉసికి హో
ప్యార్ కర్నే

ఆటలు: నేడు 3-00, 6-15, 9-30
జెమినీ వారి:

ఘరానా

GEMINI'S GHARANA
A GREAT FAMILY DRAMA

12 వ వారము

జమ్ఖుడ్ - హైదరాబాద్.
వైదియా - బొరంగాబాద్
న్యూ మదన్ - గుల్బర్గా
శారదా - నాందేడ్
రీగల్ - లాతూర్
మరియు
న్యూ థియేటర్ (ఆదిలాబాద్)
విజయ - (హన్మకొండ)

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 20వ తేదీన కర్నూలు జిల్లాలో కోయిల కుంట్లవద్ద పి.డి.ఎస్ సెన్షన్ బ్లాకును ప్రారంభించారు. సభకు శాసనసభ్యులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ఫ్రాన్సులో మరో నలుగురు
మంత్రులు రాజీనామాలిచ్చే సూచన

తమవర్గానికి చెందిన నలుగురు మంత్రులు రాజీనామాలీయాలని కన్సర్ వేటివ్ పార్టీ తీర్మానం

ప్యారిస్, మే 28

తమ పార్టీకి చెందిన నల్గురు మంత్రులు రాజీనామా లీయాలని ఫ్రాన్సు కన్సర్ వేటివ్ పార్లమెంటరీ వర్గము తీర్మానించింది. తీర్మానానికి అనుకూలముగా 31 ప్రతికూలముగా ఐదు ఓట్లు లభించాయి.

పార్టీ విధానాలకు ముఖ్యంగా యూరోపియన్ల విషయములోను, రాజ్యాంగము నమలుపరచుటలోను ప్రభుత్వ విధానం పూర్తిగా వ్యతిరేకముగా యుందను తీర్మానాన్ని పార్లమెంటరీ వర్గము ఆమోదించింది.

గత బుధవారం క్యాథలిక్ పార్టికి చెందిన 5 గురు మంత్రుల రాజీనామా తర్వాత కన్సర్ వేటివ్ వర్గము పైనిర్ణయము చేసింది. ప్రభుత్వము అవలంబిస్తున్న యూరోపియన్ విధానానికి వ్యతిరేకంగానే గత వారం 5 గురు మంత్రులు రాజీనామాలు సమర్పించారు. వారు రాజీనామా లిచ్చుటకు ఒక రోజు ముందు జనరల్ డిగాలి విలేఖరుల సమావేశంలో యూరోపియన్ విధానాన్ని వ్యక్తపరచారు.

రచయితల గ్రంథాలు, చిత్రాల ప్రదర్శన

ఆంధ్రమహిళా సభ రజతోత్సవ సందర్భంగా

మద్రాసు. మే 28

ఈనెల 27 వ తేదీన భారతదేశ రచయిత్రులు వ్రాసిన గ్రంథాల ప్రదర్శనకు శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ ప్రారంభోత్సవము జరపుతారు. ఇట్టి ప్రదర్శన మనదేశములో ఏర్పాటుచేయబడటము ఇదే ప్రథమము. ఆంధ్ర మహిళాసభ రజతోత్సవ సందర్భముగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడుతున్నది. ఇప్పటి వరకు దేశ[illegible] ప్రదర్శన నిమిత్తము వివిధ భాషలలో రచయిత్రులు వ్రాసిన గ్రంథాలు 600 వరకు అందినవి. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ ఆంధ్రప్రదేశ్. పరిణీతాదేవి అస్సాం. కుథలశాదాన్ బెంగాలి, అమృతప్రీతమ్ పద్మినిసేన్ గుప్త, రాజకృష్ణన్, లీలావతి మున్షగు రచయిత్రుల గ్రంథాలు వీనిలో ఉన్నాయి

గ్రంథాల ప్రదర్శన మాత్రమే కాక కళాకారిణులు వేసిన చిత్రాల ప్రదర్శన గూడా ఏర్పాటు చేయబడుతున్నది.

గ్రంథాలయాలకు కార్పొరేషన్ గ్రాంటు

డిప్యూటీ కమీషనర్ ప్రకటన

హైదరాబాదు, మే 28

నగర మునిసిపల్ కార్పొరేషన్ 1962-63 లో గ్రాంటు రూపంలో ఆర్థిక సహాయం చేయుటకు హైదరాబాదులోని గ్రంథాలయాలు, పఠన మందిరాలనుంచి దరఖాస్తులు స్వీకరించ నిశ్చయించింది.

దరఖాస్తులు పంపుటకు యీ నెల 31 వ తేదీని ఆఖరుగడువుగా నిర్ణయించబడినది. దరఖాస్తు పత్రాలు గ్రాంటుకుసంబంధించినతదితరవిశేషాలు మొదలైనవాటిని కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయంలో ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చునని నగర మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ రిలేషన్సుశాఖ విడుదలచేసిన ప్రకటనలో తెలుపబడినది.

కల్లు-కాపు సారాయి స్వాధీనం

నగరంలో పలుప్రాంతాలందు పోలీసు దాడులు

హైదరాబాదు, మే 28

ధూల్ పేటలోను నగరంలోని వివిధ ప్రాంతాలలోను ఇన్స్పెక్టర్ శ్రీ గజానన్ ప్రసాద్ పర్యవేక్షణలో ఎక్సైజ్ సిబ్బంది నిన్న జరిపిన దాడులలో 45 గ్యాలన్ల కాపుసారాయి స్వాధీనం చేసుకోబడినది.

ఎక్సైజ్ సిబ్బందిదళం యీ సందర్భంలో కాపుసారాయి తయారు చేయు సామగ్రిని కైవసం చేసుకొన్నది.

సుల్తాన్ బజారు డివిజన్ పోలీసు అసిస్టెంట్ కమీషనర్ శ్రీ శాంత్ కుమార్ ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది గత శనివారంనాడు కల్లు అంగళ్ళపై జరిపిన దాడులలో 10 సేర్ల గుడంబాను, 58 సేర కల్లును స్వాధీనం చేసు[illegible] కల్లు చేరవేస్తున్న 14 మందిని పోలీసులు అరెస్టుచేసి వారిపై కేసులు పెట్టారు.

మోసకారుల అరెస్టు

మతంపేరుతో ప్రజలను మోసం చేసి సొత్తుల నపహరిస్తున్న 40 నుంచి 54 యేండ్ల మధ్యవయస్సుగల 4 గురు పాత నేరస్తులు ఒకయువకుడు సెంట్రల్ క్రైంబ్రాంచ్ పోలీసు అధికారులకు పట్టుబడ్డారు. 5 గురిని స్థానిక సత్రములో యిన్స్పెక్టరు శ్రీ చందన్ సింగ్ గుర్తించి అరెస్టు చేయటం జరిగింది.

అరెస్టుఅయిన ఈ 5 గురు గ్రామాలలోని ప్రజలను మాటలతో బోల్తా వేసి తద్వారా వారి యిండ్లలో ఆతిథ్యముపొంది చేతికిఅందిన సొత్తును కాజేసి పరారు కావటం జరుగుతోందని తెలుస్తున్నది. వీరు దేవాలయాలు నిర్మిస్తామని, మాంత్రికులమని, హోమాదులు నిర్వహిస్తామని గ్రామాలలో చెప్పేవారట.

చోరీకేసులలో అరెస్టులు

విద్యుచ్ఛక్తి శాఖలో జాతాకూలికూలీగా పనిచేస్తున్న జంగయ్యఅనే వానిని 5 రోజులపాటు రిమాండ్‌లో వుంచవలసిందని నగర మేజస్ట్రేట్ స్థానిక క్రైంబ్రాంచి పోలీసు అధికారులకు ఉత్తర్వు చేశారు.

నగరంలో పలుకాపురాలందు జరిగిన ప్రభుత్వ రాగితీగె దొంగతనాలతో జంగయ్యకు సంబంధమున్నట్లు ఆరోపించబడుచున్నది. పోయిన రాగితీగెలో 150 అడుగుల తీగెను పై అనుమానితుని వద్ద స్వాధీనంచేసుకోబడినది. రాగితీగె చోరీల సందర్భంలో పోలీసులు చురుకుగా దర్యాప్తు సాగిస్తున్నారు.

చోరీ సొత్తును దగ్గరవుంచుకొన్నాడన్న కారణంగా, 4 వ డివిజన్ పోలీసు అధికారులు మహంకాళివీధిలో నివసిస్తున్న రాధాకృష్ణ అనే వానిని అరెస్టు చేశారు.

థాయిలాండ్‌కు ఇతరదేశాల పటాలాలు

లండన్, మే 28

థాయిలాండ్‌కు బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ సైనిక దళాల పంపదలపడం ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు నెలకొనడానికి అమోఘముగా తోడ్పడగలదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ తెలిపారు.

కామన్స్‌సభలో వేయబడినప్రశ్నకు సమాధానమిస్తూ బ్రిటిష్ విమానదళ పటాలం ఒకటి థాయిలాండ్‌కు పంపబడిన అని థాయిలాండ్ పై దాడిజరిగిన రక్షణ నివ్వగలవన్నారు వీరు.

6 వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.
మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

లక్ష్మి వరంగల్ | సుందర్ ఖమ్మంమెట్ | మోహన్ నిజామాబాద్.

రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 3-0 గం॥ గొప్ప విడుదల

ఉషా ఫిలిమ్స్

* భాగ్యవంతులు * తెలుగు

తా: రాజసులోచన, ఇ. వి. సరోజ, లక్ష్మీరాజ్యం, ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. ఆర్. రాధ, ఎమ్. ఎస్. నంబియార్,

సంగీతం: ఘంటసాల | నిర్మాణం: కె. వి. ఆర్. చౌదరి | దర్శకత్వం: పి. నీలకంఠం

దీపక్ మహల్ హైదరాబాద్
చిత్రా సికింద్రాబాద్

ఆటలు: 8-0, 6-90, 9-30

ప్రభాత్- ఖమ్మంమెట్. | శ్రీ ప్రభాత్ టాకీస్ - నిజామాబాద్

—వాణీ విడుదల.

మహబూబ్ నగర్‌లో వ్యవసాయ ప్రదర్శనశాల

మహబూబ్‌నగర్, మే 28

జిల్లా కలెక్టర్ శ్రీ జి. దక్షగిరి ఖురేషి యీ నెల 7వ యిక్కడ యేర్పాటు చేయబడ్డ వ్యవసాయ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామాలనుంచి రైతులు హాజరైనారు.

ప్రదర్శనశాల వద్ద కలెక్టరుకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ గులాం అహ్మద్ స్వాగతం చెప్పారు.

దివాన్‌దేవిడివద్ద
27-5-62 ఉ॥ 10-00 గం.

గొప్పవేలం అవకాశం

రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ ఇంక్ షీట్లు, ఇనుపకమ్ములు, గర్డర్లు పడగొట్టబడిన దేవిడీల నిర్మాణపుసామాగ్రి ఫర్నీచర్, క్రాకరీ డ్యూరీలు, సైకిళ్ళు, గృహాలంకరణ వస్తువులు.

మే 26 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్

NOTICE

My Client Sri S. Jagadeswariah alias S. Eswariah has entered into an agreement for the purchase of a house No. 22-2-100 situated in Komatiwadi inside Dabirpura Hyderabad- A. P. from Sri Bejugam Ratniah son of Sri Lakshminarsu, resident of Komatiwadi inside Dabirpura Hyderabad- A. P. and has paid earnest money to him. Valid objections or claims, if any, regarding the said property shoud be addressed to the undersigned on or before 2-6-1962. In the absence of any valid objection or claim the sale will be completed and there--after no objection or claim shall be entertained.

AMRITLAL DESAI, B.A.LL.B.,
Highcourt Pleader,
Isamia Bazar, Hyderabad- A. P.

ప్రేక్షకుల కోర్కెపై తిరిగి
రేపు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

ప్రభాత్- హైదరాబాద్
విజయ ప్రొడక్షన్స్
* జగదేకవీరుని కథ * తెలుగు

తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, కమలాకుమారి, గిరిజ, రేలంగి. —విజయ విడుదల.

రేపు మ॥ 12-00 నుండి గొప్ప విడుదల

* రాజశ్రీ ప్రొడక్షన్స్ ఆర్తి *

దర్శకత్వం: పాణి మజుందార్ | సంగీతం: రోషన్ | పాటలు: మజ్రూహ్

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ, పిన్‌కమల్, జాగిర్దార్, రాజేంద్రనాథ్, విజయచౌదరి.

రాయల్ హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-0, 3-0, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-0, 6-15, 9-30.



రెండు థియేటర్లలోను ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.
—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

నేడు సా॥ 3-15 కు గొప్ప విడుదల

ఉద్రేకము గలిగించు ఉత్తమ కథావస్తువు వెండి తెరపైకి తేబడినది.

శరత్‌చంద్ర ఛటర్జీస్ ఆలోక్ భారతి ప్రొడక్షన్స్:

సౌతేలా భాయ్
(హిందీ)

★

—:తారాగణం:—

* గురుదత్,
* ప్రణతి ఘోష్,
* రాజ్‌కుమార్,
* బిపిన్ గుప్త,
* బేలా బోస్,
* కన్హాయలాల్,
* ఎస్. ఎన్. బెనర్జి,
* హానీ ఇరాని,
* సరోష్ ఇరాని మొ॥

SAUTELA BHAI
AN ALOK BHARATI PRODUCTION • GEMINI RELEASE

★

పాటలు: శైలేంద్ర. | సంగీతం: అనిల్ బిశ్వాస్. | దర్శకత్వం: మహేశ్ కౌల్.

బసంత్- హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

మరియు మోహన్ బొరంగాబాద్. | రాజ్‌మహల్ జాల్నా. | హనుమాన్ మహబూబ్‌నగర్.

(Bahar.) జెమినీ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad Ap